303088

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరము గ్యారంటీ * ఫోన్ 3347-గ్రామ్స్: TEXMOTOR
నకిలీలనుగూర్చి మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ (కోయంబత్తూరు)

ఆంధ్రపత్రిక

యూనీకెమ్
మందులలో నమ్మదగిన పేరు
యూనీకెమ్
లేబొరేటరీస్ లిమిటెడ్

Regd H. NO 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 13

విజయవాడ శనివారం 13—4—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

న్యాయస్థానాల్లో ప్రాంతీయ భాషల వాడకాన్ని వాయిదా వేసే ప్రశ్నే లేదు

గోవిందమీనన్ స్పష్టీకరణ

ప్రభుత్వ విధానంవల్ల దేశం విచ్ఛిన్నం కాగలదని సెతల్వాడ్, దప్తారీల హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

సుప్రీం కోర్టు కార్యకలాపాలు హిందీలోను, హైకోర్టుల కార్యకలాపాలు హిందీ, ప్రాంతీయ భాషలలోను నిర్వహించడంవల్ల న్యాయపాలనరీత్యా భారత్ ఐక్యతకు ఎలాంటి ప్రమాదం వుండదని న్యాయశాఖామంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడిక్కడ అన్నారు.

ప్రాంతీయ భాషలు అభివృద్ధి చెందేవరకు, న్యాయపరిపాలనలో వాటి వినియోగాన్ని వాయిదావేసే ప్రశ్నే లేదని ఆయన స్పష్టం చేశారు.

ప్రాంతీయ భాషలను ఇప్పటినుంచే ఉపబోధనా భాషగాను ప్రాంతీయ భాషలను ఉపయోగించడం వాటి సక్రమాభివృద్ధికి అత్యవసరమని ఆయన అన్నారు. న్యాయ సంబంధమైన ఉద్దేశాలను వ్యక్తంచేసే ఉత్తమ సాధనాలుగా భారతీయభాషలకు తగిన స్థానము వున్నదని ఆయన చెప్పారు.

భారత న్యాయవాదుల సంఘంవారు ఏర్పాటు చేసిన ఒక గోష్ఠిలో శ్రీ గోవిందమీనన్ ప్రారంభోపన్యాసంచేశారు. న్యాయవాదులు, న్యాయమూర్తులు ఒక చోటనుంచి ఇంకో చోటకు వెళ్లడం విషయమై గోష్ఠిలో వ్యక్తమైన భయసందేహాలు పూర్వజనితమైన అభిప్రాయాలేనని ఆయన అన్నారు

సరిగ్గా దశ మధ్యకాలంలో ప్రాంతీయ భాషలలో న్యాయ నిర్ణయం గావించడానికి నాంది పలకాలని ఆయన కోరారు. హిందీయేతర రాష్ట్రాలవారు కోరునంత కాలం ఇంగ్లీషు వినియోగం కొనసాగనున్నందువల్ల "మధ్యకాలం" అనే పదాన్ని ఆయన వాడారు.

హిందీలోను, ఇతర ప్రాంతీయ భాషలలోను న్యాయశాస్త్ర గ్రంథాలు, పత్రికలు, ఇతరమైనవి అభ్యసమయ్యేట్లు చూడడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. భారతీయ భాషలలో క్షణప్రాయమైన న్యాయవాదులకు నష్టపోతున్నామనే భావం కలుగకుండా చూడడంకోసం ఈ భాషలను న్యాయస్థానాలలో మౌఖిక ప్రాతిపదికపై వినియోగించేట్లు చేయవలసి ఉన్నదన్నారు.

ప్రాంతీయ భాషలలో న్యాయపరిపాలనా రంగంలో నిలదొక్కుకుని నిలబడగలగడానికి కొంతకాలం పట్టగలదని, అప్పటికి అవి స్వరూప స్వభావాలలో అభివృద్ధిని సాధించగలవని ఆయన చెప్పారు.

అంతకుముందు న్యాయవాదుల సంఘాధ్యక్షుడు శ్రీ ఎం.సి. సెతల్వాడ్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర శాసనాల రచనలోను పై కోర్టులక్రార్యకలాపాలలోను, న్యాయవిద్యా యోగించాలి అన్న కోర్కెను ఆమోదించవలదని గట్టిగా విజ్ఞప్తిచేశారు.

అలా అంగీకరించినట్లయితే దేశంలో తలఎత్తిన ప్రాంతీయ శక్తులను, విచ్ఛిన్నకర శక్తులను బలపరచడంలో తాము భాగస్వాములుగా తయారయ్యే ప్రమాదం ఉన్నదని ఆయన హెచ్చరించారు.

భారత అటార్నీ జనరల్ శ్రీ సి.కె. దఫ్తారీ ప్రసంగిస్తూ, ఇంగ్లీషునుంచి ప్రాంతీయ భాషలలోకి, హిందీలోకి మార్చిడి పూర్తితంగా ఉన్నదన్నారు. దీనివల్ల విచ్ఛిన్నకర శక్తులు విజృంభించి, శాంతిభద్రతలు మంటగలిగిపోయేప్రమాదం ఉన్నదని ఆయనకూడా హెచ్చరించారు.

శతఘ్నులతో ఇజ్రేల్, జోర్డాన్‌ల పోరు

10 మంది ఇజ్రేలీ సైనికులకు గాయాలు

టెల్‌అవీవ్, ఏప్రిల్ 12 : ఇజ్రేల్, జోర్డాన్ దళాలు నిన్న జోర్డాన్ నది మీదుగ శతఘ్నులతోను, పదాతిపాకులతోను ఎనిమిది గంటలసేపు కాల్పులుజరుపుకున్నాయని సైనిక ప్రతినిధి ఒకరు గతరాత్రి ఇక్కడ తెలియజేశారు. టీపెన్‌లోయలోని గెషేర్ సమీపంలో జరిగిన ఈ పోరాటంలో 10 మంది ఇజ్రేలీ సైనికులు గాయపడ్డారని ఆ ప్రతినిధి చెప్పారు.

జోర్డాన్ సేనలు నిన్న ఉదయం 7.30 గంటలకు కాల్పులను ప్రారంభించాయని మొదట ఆటోమేటిక్ ఆయుధాలను, ఆ తర్వాత భారీ పిరంగులను వాడాయని, గాలీలీ సముద్రానికి దక్షిణంగా ఉన్న ఆరుమైళ్ల పరిధిపై పడవున ఈ కాల్పులు జరిగాయని, 3.30గంటలకు కాల్పులు నిలిచిపోయాయని ఆ ప్రతినిధి వివరించారు.

జోర్డాన్ దళాలు గెషేర్, బియట్ జోసెఫ్ జార్జేవాడీబ్యుట్టిన్‌లపై అగ్నివర్షాన్ని కురిపించాయని ఆయన అన్నారు.

(ఇజ్రేలీలే మొదట కాల్పులు ప్రారంభించారని, మధ్యాహ్నం 1.20 గంటలకు కాల్పులు ఆగిపోయాయని అమ్మాన్‌లో జోర్డాన్ ప్రతినిధి ప్రకటించారు.)

మార్చి 29 తర్వాత జరిగిన పోరాటాలలో ఇదే పెద్ద పోరాటమంటున్నారు.

కిబుట్జుల్‌నుంచి పోరాటాన్ని తిలకించిన ఆసోసియేటెడ్ ప్రెస్ విలేకరి ఇజ్రేలీ మోర్టారు గుండ్లు జోర్డాన్ ప్రాంతంలో ఉన్న షేక్ మహమ్మద్‌పై పడడం తాను చూశానన్నారు.

గున్నార్ జారింగ్ టెల్ అవీవ్ రాక

పశ్చిమాసియాలోని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక దూత గున్నార్ జారింగ్ నిన్న టెల్ అవీవ్ వచ్చారు. జెరూసలెంలోని ఇజ్రేలీ అధికారులతో ప్రధానమైన చర్చలు జరుపుతారని అనుకుంటున్నారు.

కుట్ర ఫలితంగానే లూథర్‌కింగ్ హత్య

అమెరికాలో అనుమానాలు

న్యూయార్క్, ఏప్రిల్ 12 : అమెరికాలో పౌరహక్కుల ఉద్యమ నాయకుడు డాక్టర్ మార్టిన్ లూథర్‌కింగ్ హత్యకు ఎవరో ఒక వ్యక్తి మాత్రమే కారకుడుకాదని, పెద్ద కుట్ర ఫలితంగానే ఈ హత్య జరిగిందని ఇక్కడ అనుమానం ప్రబలుతున్నది.

కింగ్‌హత్యకు కుట్రకారణం కాదని అధికారులు పలుసార్లు ప్రకటనలు చేసినప్పటికీ, కుట్రయే కారణమన్న అనుమానం రోజురోజుకు ప్రబలుతున్నది.

హత్యజరిగిన మరుసటిరోజున అమెరికా అటార్నీ జనరల్ రామ్‌సీక్లార్క్ ఒక ప్రకటన చేస్తూ, కింగ్‌హత్యకు కుట్రకారణం కాదని ఖండించారు. రెండవరోజు కూడా అదేప్రకటన చేశారు.

కింగ్ హత్యచేయబడిన రెండు మూడు నిముషాలలోనే, పారిపోతున్న వాంతకుని పట్టుకోకుండా కుట్రకు సంబంధించిన వ్యక్తులు పోలీసులను తప్పుత్రోవ పట్టించేవిధంగా అబద్ధపు పిలుపులు పంపారని నిన్న వెల్లడైంది. దీన్నిబట్టి కింగ్‌హత్యకు ఒక్కడే బాధ్యుడని ప్రభుత్వవర్గాలవారు చెప్తున్న వాదాన్ని ఎవరూ నమ్మడంలేదు.

ఈ హత్యపై దర్యాప్తు ఎఫ్. బి. ఐ ఆధ్వర్యంచబడింది. దర్యాప్తు సక్రమంగా జరుగదని ఇందుకు కారణం రెండేళ్ళక్రితం డాక్టర్ కింగ్‌కు, ఎఫ్. బి. ఐ. ప్రధానాధికారి ఎడ్గార్ హూవర్‌కుమధ్య వివాదం తలయెత్తడమేనని భావించబడుతున్నది.

శ్వేతజాత్యహంకారులకు ఎఫ్. బి. ఐ. మద్దతు కలదని డాక్టర్ కింగ్ లోగడ చేసిన విమర్శను 'పూర్తి అబద్ధమని' హూవర్ త్రోసిపుచ్చారు.



రంగూన్‌లో చర్చలు

సైగాన్‌లో దౌత్య వర్గాల భావన

సైగాన్, ఏప్రిల్ 12 : అమెరికా, ఉత్తర వియత్నాంల మధ్య ప్రాథమిక సంభాషణలు జరపడానికి బర్మా రాజధాని రంగూన్ తగిన స్థలమని ఇక్కడి దవుత్య పరిశీలకులు భావిస్తున్నారు.

బర్మా తటస్థ దేశం. సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ బర్మాకు చెందిన వ్యక్తి.

హానోయ్ ఎంచుకున్న నాంఫెన్ కంబోడియా రాజధాని. అమెరికాతో కంబోడియాకు దవుత్య సంబంధాలు లేనందున అది తటస్థ దేశంగా పరిగణించబడదు.

ఇక న్యూఢిల్లీ. అమెరికాసూచించిన స్థలాలలో ఇది రెండవది. కాని చైనాతో భారత్‌కు విభేదాలువున్నందున ఉత్తరవియత్నామ్ ఢిల్లీని అంగీకరించదు.

అయితే రంగూన్‌లో అన్ని ఆధునికసౌకర్యాలు వున్నవి. ఆధునిక వార్తాప్రసార సౌకర్యాలు కూడా వున్నవి.

బర్మా ప్రభుత్వం వియత్నామ్‌లో శాంతి కోరుతున్నది. అది ఏపక్షాన్ని విమర్శించడం లేదు.

—:o:—

వీలైనంత త్వరలో మద్య నిషేధం

మద్రాసులో మద్యనిషేధ మహాసభ రాష్ట్ర భుత్వాలకు సుశీలానయ్యర్ విజ్ఞప్తి

మద్రాసు, ఏప్రిల్ 12 :

మద్య నిషేధాన్ని వ్యతిరేకించేవారు, తమను వ్యతిరేకించేవారని, అందుకోసం వారికి తగు ఓట్లు లభించబోవని మహిళలు ప్రకటించాలని అఖిలభారత మద్య నిషేధమండలి అధ్యక్షురాలు డాక్టర్ సుశీలా నయ్యర్ నేడు విజ్ఞప్తిచేశారు.

నాల్గవ అఖిలభారత మద్యనిషేధ మహాసభలో డాక్టర్ సుశీలానయ్యర్ అధ్యక్షోపన్యాసమిస్తూ, హేతువాదాన్ని ప్రభుత్వం విస్మరించేటట్లు చేయడానికి పికెటింగ్ ఒక్కటే మార్గమైనట్లయితే సారా దుకాణాల ముందు పికెటింగ్ జరపడానికి మహిళలు సిద్ధపడవలసి ఉన్నదన్నారు.

వీలయినంత త్వరలో ముఖ్యంగా 1969 అక్టోబర్ 2వ తేదీనాటికి సామాన్య మానవుని ప్రయోజనాలదృష్ట్యా మద్యనిషేధాన్ని పూర్తిగా ప్రవేశపెట్టగలమని నిస్సందేహంగా ప్రకటించాలని రాష్ట్రప్రభుత్వాలకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈలోగా వేతనాల దినంనాడు అన్ని సారా దుకాణాలను మూసివేయాలని ఉత్తర్వులు జారీచేయాలని ఆమె సూచించారు.

త్రాగుబోతుగినవారి వేతనాలను వారి భార్యలకు చెల్లించదగునని, దీనివల్ల వారి కుటుంబాలు తిండికి లేక మాడిపోయే ప్రమాదం తప్పుతుందని ఆమె చెప్పారు. పిత్తు పనియాలను, మత్తు మందులను వ్యతిరేకించే నిధంగా విద్యను రూపొందించాలని, ఈ మేరకు తమ పాఠాన్ని తయారుచేసి పాఠ్యగ్రంథాలలో పొందుపరచాలని రాష్ట్రప్రభుత్వాలకు, విద్యా సంస్థలకు ఆమె విజ్ఞప్తిచేశారు.

మద్యనిషేధాన్ని అమలు జరపడంలో అధికారులకు హృదయపూర్వకంగా సహకరించవలసిందిగా ప్రజలను ఆమె కోరారు. మద్య నిషేధ కార్యకర్తలు సారాను అక్రమంగా కాచే వారిని కలుసుకుని వారు దురాచారపూరితమైన ఈ వ్యాపారాన్ని విడనాడేట్లు ప్రయత్నించాలని ఆమె అన్నారు.

మద్యనిషేధ విధానాన్ని కొనసాగించడంలో మద్రాసుప్రభుత్వం అనుసరిస్తున్న ధృఢ వైఖరికి ప్రశంసా సూచకంగా ఈ మహాసభ మద్రాసులో ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.

ఆదాయం పెంపుదల పేరులోను, పరిస్థితుల క్లిష్టత పేరులోను, ఒక రాష్ట్రం తర్వాత ఒక రాష్ట్రం, అది కాంగ్రెస్ పాలనలో ఉండనివ్వండి. కాంగ్రెసేతరపాలనలో ఉండనివ్వండి మద్యనిషేధాన్ని రద్దుచేయడం పట్ల బలహీన దోరణిపట్ల శ్రీమతి సుశీలానయ్యర్ తన విచారాన్ని వ్యక్తంచేశారు.

గాంధీజీ శతజయంత్యుత్సవాలను 1969లో సముచిత రీతిని జరపడానికి కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు సంఘాలను నియమించాయని, అయినా గాంధీజీ ఎంతో ప్రాముఖ్యమిచ్చిన కార్యక్రమాన్ని, మరింత ఆదాయం పేరుతో లేదా మద్యనిషేధాన్ని సమర్థవంతంగా అమలుజరపడంలో ఇబ్బందుల పేర్లతో గాలికి వదలి వేశారని ఆమె అన్నారు.

పది సంవత్సరాలలో పూర్తి మద్యనిషేధాన్ని సాధించాలని సిఫారసుచేస్తూ, ఇందుకు తగు నిర్మాణాత్మకమైన చర్యలను సూచిస్తూ శేఠ్‌చంద్ సంఘం సమర్పించిన నివేదికపై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవటం శోచనీయమని ఆమె అన్నారు.

చిత్తశుద్ధికి బోనస్

మద్య నిషేధంపై కేంద్రానికి అన్నాదురై సూచన

మద్రాసు, ఏప్రిల్ 12 : మద్యనిషేధాన్ని చిత్తశుద్ధితో అమలు జరుపుతున్నందుకు రాష్ట్రప్రభుత్వానికి బోనస్‌ను యివ్వవలసిందిగా మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వాల్గవ అఖిల భారత మద్యనిషేధ మహాసభకు శ్రీ అన్నాదురై ప్రారంభోపన్యాసం చేస్తూ, మద్యనిషేధాన్ని అచ్చితంగా అమలు జరపడంవల్ల రాష్ట్రప్రభుత్వ ఖజానాకు వచ్చిన నష్టాన్ని పూడుచుకోవడం కోసం తాను ఈ విజ్ఞప్తిని చేయడం లేదన్నారు. రాష్ట్రంలో మద్యనిషేధ కార్యక్రమాన్ని మరింత విజయవంతం కావించడానికి "ఉదారంగా (గ్రాంట ను) మంజూరు చేయవలసిందిగా కేంద్రాన్ని ఆయన కోరారు.

విజిలెంట్ స్క్వాడ్‌లను నియమించడానికి పోలీసుదళాన్ని పటిష్ఠం చేయడానికి నిధులు కావాలని కూడా కోరారు.

కేంద్రం సహాయంవున్నా, లేకపోయినా రాష్ట్రంలో మద్యనిషేధ కార్యక్రమాన్ని కొనసాగించాలన్న డి. ఎం. కె. ప్రభుత్వ విధానంలో ఎలాంటిమార్పు వుండబోదని ఆయన ప్రకటించారు.

(యు. ఎన్. ఐ.)

బీహార్ మంత్రివర్గం విస్తరణ

వారం రోజుల్లో పూర్తి : భోలాశాస్త్రి ప్రకటన

పాట్నా, ఏప్రిల్ 12 : తన మంత్రివర్గం విస్తరణ వారంరోజుల్లో పూర్తికాగలదని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ భోలాపశ్వాన్ శాస్త్రి నిన్న ఇక్కడ విలేకరులకు తెలియజేశారు.

మంత్రివర్గం సుస్థిరత్వాన్ని గురించి అడగ్గా మొత్తం 318 మంది శాసనసభ్యులలో 175 మంది మద్దతు తనమంత్రివర్గానికి వున్నందువల్ల, అది అధ్యయనభావిలో పతనమయ్యే ప్రమాదమేదీ లేదని ఆయన స్పష్టం చేశారు.

ఐక్యసంఘటన భాగస్వామిపక్షాలలో వివాదం వున్నప్పటికీ, భారతీయ క్రాంతిదల్ అధ్యక్షుడు శ్రీ మహామాయాప్రసాద్‌సిన్హా, ఇతర బి. కె. డి. శాసనసభ్యులు ప్రభుత్వానికి తమ పూర్తిమద్దతును యిస్తున్నారని ఆయన తెలిపారు.

వారానికి మించి శాసన సభను వాయిదా వేయరాదు

స్పీకర్ అధికారాలపై గజెట్ ప్రకటన

'ఆంధ్రపత్రిక' (ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 12 :

శాసనసభ సభాపతి తన నిర్ణయంపై ఏడు రోజులకు మించి సభను వాయిదా వేయరాదు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు చెందిన సభా కార్యక్రమాలు, నిర్వహణకు సంబంధించిన నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వ గజెట్‌లో ప్రకటించబడినవి. ఈ నిబంధనలలో పై అంశం కూడా పేర్కొనబడింది.

అయితే సభా నాయకుని అనుమతిపైగాని లేదా అభ్యర్థనపైగాని సభాపతి సభను ఏడు రోజులకు మించి వాయిదా వేయవచ్చును.

ఈ నిబంధనలలో ఇంకా క్రింది అంశాలు కలవు : ఒకవేళ, సభ వాయిదా పడే తేదీకి ముందు లేదా వాయిదా పడే సమయానికి లేదా సమావేశాలు ముగిసే దీర్ఘకాలం వాయిదా పడిన తర్వాత సభ్యులకు 72 గంటలు ముందుగా నోటీసు ఇచ్చి శాసనసభ సమావేశాన్ని సభాపతి ఏర్పాటు చేయవచ్చును.

పంజాబ్ అసెంబ్లీ స్పీకర్ ఇటీవల శాసన సభను ఒకే తరి రెండు మాసాలపాటు వాయిదా వేసినందున ఈ చర్య దేశంలో వివాదంగా ఉత్పన్నమైంది.

ఇక సభలో కోరం విషయమై, సభాపతి లేదా అధ్యక్షస్థానంలో వున్న వ్యక్తిలో కలుపుకుని మొత్తం సభ్యుల సంఖ్యలో పదవ వంతు కోరం వుండాలని నిబంధించబడింది.

శాసనసభకు సంబంధించిన ప్రాంతం క్రింది విధంగా పేర్కొనబడింది:

శాసనసభా మందిరం, లాబీలు, కమిటీ గది, పార్టీ గదులు, గ్యాలరీలు, గ్రంథాలయం, సభాపతి ప్రకటించే తదితర ప్రదేశాలు.

ఈ సందర్భంలో ఒక అంశాన్ని ప్రస్తావించ వచ్చును. ఒక క్రిమినల్ కేసు వ్యవహారంలో పోలీసులు అన్వేషిస్తున్న అతివాదకమ్యూనిస్టు శాసనసభ్యుని గత మార్చి 27వ తేదీన శాసనసభమంచి వెలుపలకు వచ్చినప్పుడు పోలీసులు అరెస్టుచేశారు. ఈయన రాజ్యసభ ఎన్నికలలో వోటువేయడానికి శాసనసభకు వచ్చారు.

ఈ అరెస్టు జరిగినప్పుడు ఒక శాసనసభ్యుని శాసనసభ ఆవరణలో అరెస్టుచేయడం సభా హక్కులను ఉల్లంఘించడమని ప్రతిపక్షాలవారు అభ్యంతరం తెలిపారు. అప్పుడు ఈ విషయమై దర్యాప్తుజరిపి తగుచర్య తీసుకొనగలమని ముఖ్యమంత్రి సభవారికి హామీయిచ్చారు.

శాసన సభను వాయిదా వేసే విషయంలో

(మిగతా 2 వ పేజీలో)

రాయ్‌బరేల్లీకి ప్రధాని పయనం

లక్నో, ఏప్రిల్ 12 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ నియోజకవర్గంలో రాయ్‌బరేల్లీలో ఒకరోజు పర్యటించేందుకుగాను నేడిక్కడకు వచ్చారు.

శ్రీమతి ఇందిరాగాంధి కూడా ఆమెకోడలు శ్రీమతి సోనియా రాజీవ్ వున్నారు.

వారిక్కడనుంచి కారులో రాయ్‌బరేల్లీ వెళ్లారు. యు. పి. గవర్నర్ డా. గోపాలరెడ్డి ఆమెకు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

గని ప్రమాదంలో 14 మంది మృతి

35 మందికి గాయాలు : మధ్యప్రదేశ్ చిరిమిరిలో ఘోర ప్రమాదం

జబల్‌పూర్, ఏప్రిల్ 12 :

ఛత్తీస్‌ఘఢ్ ప్రాంతంలోని చిరిమిరి బొగ్గుగనిలో ఒక పైకప్పు కూలి అక్కడి కక్కడే 14 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర ప్రమాదంలో మరి 35 మందిగాయపడ్డారు.

నిన్న జరిగిన ఈ దుర్ఘటన నేడిక్కడకు తంతి వర్తమానంద్వారా చేరింది.

ఈ గని అంతా జలమయం అయిపోయింది. రెండవ షిఫ్ట్‌లో పనిచేస్తున్న మరో పాతిక మంది కార్మికులు లోపల చిక్కుపడిపోయారని భావించబడుతున్నది.

ఈ తంతి వర్తమానంలో ఈ వివరాలు ఉన్నాయి :

ఈ దుర్ఘటన జరిగినప్పుడు గని లోపల 80 మంది కార్మికులు పనిచేస్తున్నారు. రక్షణ కార్యక్రమాలు ప్రారంభమైనాయి. మధ్యప్రదేశ్ గని కార్మికుల సమాఖ్యవారు కేంద్రాన్ని పూర్తి దర్యాప్తు చేయించమని కోరారు.

నీగ్రో అల్లర్ల వల్ల భీమా కంపెనీలకు నష్టం : $4\frac{1}{2}$ కోట్లు

న్యూయార్క్, ఏప్రిల్ 12: డా. మార్టిన్ లూథర్‌కింగ్ హత్యానంతరం అమెరికాలో చెలరేగిన అల్లర్లలో సంభవించిన నష్టాల ఫలితంగా భీమా కంపెనీలకు గట్టిదెబ్బ తగిలింది. కనీసం యీ నష్టం నాలుగున్నర కోట్ల డాలర్లకన్నా ఎక్కువగా వుంటుందని అంచనా.

ఈ అంచనాలు బుధవారం దాకా వేసినవని, అన్ని భీమా కంపెనీలు కలసి వేసిన అంచనాలేనని భీమా సంస్థల సంఘం ప్రకటించింది.

రాష్ట్రంలో ఒక ట్రాక్టర్ ఫ్యాక్టరీ; 3 ఎరువుల కర్మాగారాలు

-ప్రభుత్వం కృషి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 12:

రాష్ట్రంలో ఒక ట్రాక్టరు ఫ్యాక్టరీని మరియు ఎరువుల ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ట్రాక్టరు ఫ్యాక్టరీ విషయంలో ప్రయివేటు పారిశ్రామికవర్గంతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ ట్రాక్టరు కర్మాగారాన్ని హైదరాబాదులో ఏర్పాటుచేయవచ్చు. ఇక్కడ దీనికి కావలసిన సదుపాయాలన్నీ అమరిఉన్నాయి. ఈ ప్రయివేటు పారిశ్రామికసంస్థ ట్రాక్టరు ఫ్యాక్టరీ నెలకొల్పేందుకు రష్యా సహకారంకోసం ప్రయత్నిస్తోంది.

రాష్ట్రంలో ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్న మూడు ఎరువుల ఫ్యాక్టరీలలో ఒకటి కొత్తగూడెంలో ఏర్పాటవుతుంది.

దీనికి 30 కోట్లు అవసరం అవుతుంది. బొగ్గు ఆధారంగా దీనిని నిర్వహిస్తారు. పెర్టిలైజర్స్ కార్పొరేషన్‌వారు ఈ ప్రాజెక్టును సంబంధించిన తమ నివేదికను కేంద్రప్రభుత్వానికి సమర్పించారు. త్వరలోనే ప్రభుత్వం తమ నిర్ణయం తీసుకోవచ్చునని తెలుస్తున్నది.

పోతే రెండవ ఎరువుల కర్మాగారం 22కోట్ల పెట్టుబడితో ఒక అమెరికన్ సంస్థవారు విశాఖపట్టణంలో ఏర్పాటు చేస్తారు. ఇది ఆమోనియా ఆధారమైన ఎరువుల ఫ్యాక్టరీ. జిల్లా పరిశ్రామికవర్గం విజయవాడలో మరొక ఎరువుల ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నది. ఈ మూడు ఎరువుల ఫ్యాక్టరీలు ఏర్పాటైనప్పటికీ రాష్ట్రంలో ఎరువుల అవసరాలు తీరవు. ఇట్లా రాష్ట్రంలో కొన్ని ఎరువుల ఫ్యాక్టరీలు ఏర్పాటయితే బాగుంటుందని అన్నారు.

—:o:—

భోపాల్, ఏప్రిల్ 12 : కర్ఫ్యూ విధింపబడిన నగరం రట్లాంలో గతరాత్రి కొంతమంది జనానికి హోంగార్డులకు మధ్య జరిగిన ఘర్షణలో 13 మంది గాయపడ్డారు. వీరిలో ముగ్గురు పోలీసులున్నారు.

జిల్లామేజిస్ట్రేటు, పరిస్థితులనుదర్శించి ముగ్గురు పోలీసులను సస్పెండు చేయమని మొదటి తరగతి మాజిస్ట్రేటు దీనిపై విచారణ జరపాలని ఆదేశించారు.

వియత్నాంకు 10 వేలమంది సైనికులు

కొత్తగా పంపిస్తున్నట్లు అమెరికా ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 12 :

24 వేల మంది రిజర్వు సైనికులను పిలిచామని అందులో పదివేల మంది సైనికులను వియత్నాం పంపిస్తున్నామని అమెరికా రక్షణమంత్రి క్లార్క్‌క్లిఫర్డ్ నిన్న ప్రకటించారు.

ఇంకా అదనపు రిజర్వుదళాలను పిలువవలసాలా, లేదా అన్న విషయమై అధ్యక్షుడు జాన్సన్ ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోలేదని ఆయన చెప్పారు.

అధ్యక్షుడు జాన్సన్ మొన్న మార్చి 31వ తేదీన చేసిన ప్రకటన ప్రకారం యిప్పుడే పది వేలమందిని వియత్నాం పంపిస్తున్నామన్నారు. దీనితో దక్షిణ వియత్నాంలో వున్న అమెరికా సైనికులసంఖ్య 459000 అవుతుందని శ్రీ క్లిఫర్డ్ చెప్పారు.

సేనలసంఖ్యను ఇంతేమాత్రం పెంచాలన్న ఉద్దేశం అధ్యక్షుడికి ఈ దశలో లేదని ఆయన అన్నారు.

ఉత్తరవియత్నాంలో 20వ అక్షాంశరేఖకు మించి ఆపక బాంబింగ్ చేయరాదన్న అధ్యక్షుడి నిర్ణయంలో ఎలాంటిమార్పు లేదని ఆయన అన్నారు.

పరిమిత బాంబింగ్ విరమణకు అధ్యక్షుడు జాన్సన్ మార్చి 31న ఉత్తర్వు చేయడానికి ముందుకాలంలో దక్షిణవియత్నాంలోకి ఉత్తర వియత్నామీయుల అక్రమ ప్రవేశం" తగినంత"గా పెరిగిందని ఆయన ధ్రువీకరించారు. అధ్యక్షుని ప్రకటన తర్వాత ఈ అక్రమ ప్రవేశం పెరుగుదలలేటులో ఎలాంటిమార్పు వచ్చినట్లు తాకు తెలియదన్నారు.

వియత్నాంలో ప్రధానమైన సైనిక కృషిని దక్షిణవియత్నాం సాయుధదళాలకు క్రమేపీ పరం చేయడానికి విధాన నిర్ణయం తీసుకోడం జరిగిందని ఆయన చెప్పారు. అమెరికా చెందిన ఆత్యాధునిక ఆయుధాల వినియోగంలో దక్షిణవియత్నాం సైనికులకు హెచ్చుప్రాధాన్యం యివ్వడం ఆరుగురోం దన్నారు.

సుఖమైన వసతి

టూరిస్టు బస్సులలో ప్రయాణము చేయు ప్రయాణీకులందరికి సుఖమైన వసతి అన్నిసౌకర్యములతో సరసమైన రేట్లలో మావద్ద లభించును. వివరములకు సంప్రదించండి. 'హోటల్ కల్పన', 96/5మద్రాస్, తిరువళ్ళూరుహైరోడ్ విల్లివాకం, మద్రాసు—49. ఫోన్ నెం63445.

కావలెను

'జాపెక్స్' ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను 35% కమిషన్ & టి. ఏ. పద్ధతిపై అమ్ముటకు ఇండియా అంతటా పార్ట్ టైం పూర్తి టైం ఏజెంట్లు కావలెను. శాంపిల్ ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి. JAPEX (INDIA) (APM 58), P. B. 1405, Delhi-6)

ట్రాన్సిస్టర్లు

రు. 255 విలువగల 3 బ్యాండు, ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ESKO ట్రాన్సిస్టర్లకు ఏజెంట్లు కావలెను. సెట్ ఒకటికి రు. 85 కమిషన్. సులభమైన వాయిదా పద్ధతిపై శాంపిల్ ట్రాన్సిస్టరు లభించును. ఇంగ్లీషులో వ్రాయండి: Mulk Raj Loomba (H-96) Urdu Bazar, Delhi-6,

కినబడుటలేదు

యున్నము యేనుమణి. వయస్సు 10 సం. కోల మొఖము. రంగు ఎరుపు. బక్కచిలచగా యుండును. 5—4—68 నుంచి కనబడటం లేదు. ఈ అమ్మాయి జాడ తెలిపినవారికి తగిన బహుమతి ఇవ్వబడును. ఈ అమ్మాయి వెళ్లి నప్పటినుంచి ఆ అమ్మాయి అమ్మ, చిన్నమ్మ ఇద్దరుఆస్పత్రిపాలైనారుమరి దుఃఖించుచున్నారు.

ఇట్లు, జంగము వీలావతి, నర్సు.

కేసు: డా. వై. వి. ప్రతాప్‌కుమార్ మధుపర్వింగ్‌హోం. చీరాల పోస్టు (ఆం.ప్ర)

వేలం అమ్మకం

ఎం. టి. యూనిట్, గారిజన్ ఇంజనీర్ ఆఫీసు, సికింద్రాబాద్‌నందు 24 సెంటర్ల మోటారు సైకిళ్లు, కారులు, మరియు లారీలు, 16—4—68 తేదీ ఉ॥10-30 గంటలకమ్ము, మూసరం పెండింగ్ ఇంజనీరు, సి.టి.ఇ.సి., హైదరాబాద్ వారి ఆఫీసు వద్ద 2 జీపులు 16—4—68 తేదీ సా॥ 4 గంటలకమ్ము! విశాఖపట్నం గారిజన్ ఇంజనీరు ఆఫీసువద్ద 11 సెంటర్ల మోటారు సైకిళ్ళు జీపులు, లారీలు 18—4—68 తేదీ 10—30 గంటలకమ్ము (డిస్పోజల్ డైరెక్టరేట్) చంద్రమణి & కంపెనీ, మద్రాస్—1 వారిచే బహిరంగ వేలములో విక్రయింపబడును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సాంకేతిక విద్య & శిక్షణ విషయాల రాష్ట్రమండలి

మచిలీపట్నంలో కొత్త కేంద్ర ఏర్పాటు

పైకప్పులు, పార్టిషన్ 1968 జూన్‌నుంచి పైకప్పులు ఫిట్టర్ ట్రేడ్‌లలో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలకు నిర్వహించేందుకుగాను విజ్ఞానగుళ్లలోని మచిలీపట్నం ఒక కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ కైరెక్టరు యిందుమూలంగా తెలియపరుచున్నారు.

1968 జూన్‌లో జరిగే పై పరీక్షలకు హాజరయ్యే నిమిత్తం ఇంతకుపూర్వమే దరఖాస్తు చేసిన అభ్యర్థులు, ఒకవేళ మచిలీపట్నంలో కొత్తగా నెలకొల్పిన కేంద్రంలో పరీక్షకు హాజరుకాదలచినట్లయితే, అప్పటివారు యీ దిగువ సంతకందారు చిరునామాకు 15 రోజులలోగా అవసరమైన్ని తెలియచేయవలసి వుంటుంది. కార్యదర్శి,

సాంకేతిక విద్య, శిక్షణ విషయాల రాష్ట్ర మండలి, హైదరాబాదు.

పుత్తూరు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

RecNo 477/55/A2 Dt9—4—68

పుత్తూరు గ్రామ పంచాయతీవద్దన గల క్రింద సుదర్శనీకరించబడిన పనులకొరకు టెండర్లు 24—4 68 తేదీ ఉ॥ 11 గంటలకు తీసుకొనబడును. అదే రోజున ఉ॥ 11-30 గంటలకు టెండరుదారుల సమక్షములో తెరువబడును. సకాలములో దాఖలైనట్టు తేని టెండర్లు అంగీకరింపబడవు. మరియు రీటైండు కనబరుంపై ఏ పనికి టెండరు వేయునది ఎవరు వేయునది వ్రాయవలెను.

పని పేరు: తిరుపతి—అరక్కోణం రోడ్డు నందు మంచినీళ్ళ బావివద్ద పవర్ పాడ్ టాంక్ కట్టుటకు.

ఎస్టిమేటు మొత్తం: రు 10000/-

ధరావత్తు: రు. 500/-

షరా :— మిగత వివరములు ఆఫీసు పనివేళలు కాలమునందు తెలుసుకొనవచ్చును.

పుత్తూరు, తేది 9—4—68 || కే. చిత్తబాబు, కార్యనిర్వహణాధికారి.

జోతి సర్జికల్స్ వి॥ శాఖూరి గంగాధరరావు — మనుమరాలు శ్రీ యడ్లపాటి అప్పారావుగారి కుమార్తె చి॥ సౌ॥ రత్నకుమారి—మనుమడు పీరిపురి వివాహం తేది 16—3—68 శనివారం కోడపాముకంకు వైభవోపేతంగా జరిగింది.

కర్నూలు జిల్లాలో దుర్భిక్షనివారణ

రాష్ట్ర ప్రభుత్వంచే

రు 22 లక్షలు మంజూరు

కర్నూలు, ఏప్రిల్ 11: కర్నూలుజిల్లా మార్కాపురం, పత్తికొండ, ఆలూరు తాలూకాలకు చెందిన దుర్భిక్ష పీడిత ప్రాంతాలలో సహాయ చర్యలకు గాను రాష్ట్రప్రభుత్వము 22 లక్షల రూపాయలు మంజూరు చేసింది. జిల్లా పరిషత్ సమావేశంలో నిన్న అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

ఈ మూడు తాలూకాలలో భూమిశిస్తు గానీ, రైతులనుంచి బుణాల బకాయిలనుగాని వసూలు చేయవద్దని తహసీల్దార్లను కోరడం జరిగింది.

నరసాపురం పౌరసంఘం అధ్యక్షుడు

సి. లక్ష్మణరావు ఎన్నిక

నరసాపురం, ఏప్రిల్ 11: నరసాపురం పురపాలక సంఘం అధ్యక్షునిగా శ్రీ సి. లక్ష్మణరావు ఎన్నికయ్యారు.

ఈ సందర్భంలో జరిగిన పురపాలక సంఘ సభ్యుల సమావేశానికి సబ్‌కలెక్టరు శ్రీ పి. ఆనందరావు అధ్యక్షత వహించారు. సమావేశానికి 24 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. శ్రీ లక్ష్మణరావు పేరును శ్రీ కె. శ్యామలయ్య, శ్రీ ఆర్. లక్ష్మీనరసింహం పేరును శ్రీ పి. సూర్యనారాయణ ప్రతిపాదించారు. అభ్యర్థులిరువురు పోటీలోనే పాల్గొనలేదు.

లక్ష్మణరావుకు 19 వోట్లు, శ్రీ లక్ష్మీనరసింహంకు 3 వోట్లు వచ్చాయి. స్వ.వి.)

రు. 20/- లకే టాన్‌సిస్టర్

మా కొఆపరేటివ్ పద్ధతి మీద రు. 20/- లకే అందమైన పెట్టెలో, పుంపబడి యున్న 3 బ్యాండ్, ఆల్‌వరల్డ్ పోర్టబుల్ "ఎకో" ట్రాన్‌సిస్టర్ పొందండి.

Indo Japan Radio Corporation Kashmere Gate, Delhi 6.

దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత-దీగవాలాలూరుపులవారి

జీవామృతం

ఆ సంవత్సరములనుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం

(ప్రైవేట్) లిమిటెడ్

మదురాసు-17.

మద్రాసు సిటీ సివిల్ కోర్టు

O. S. No. 5220/1967

వాది: హొటల్ ఆశోకా, ఎగ్మూర్, మద్రాస్.

ప్రతివాది: టి. పి. రామస్వామి అయ్యర్, ఎడిటర్ & పబ్లిషర్, 'గుంటూరియన్', గుంటూరు—1.

రు. 1394—42 మరియు ఖర్చులు రాబట్టుకొనుటకై దాఖలైన పై దావా, 20—4—1968 తేది ఉ. 11 గంటలకు IVవ అసిస్టెంట్ జడ్జియెదుట విచారణ నిమిత్తమై వాయిదా వేయబడియున్నది.

ఇ. ఎతిరాజ్,

వాదితరపు అడ్వొకేటు, మద్రాసు.

మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్

గారిజన్ ఇంజనీర్, విశాఖపట్నం—4వారిచే, ఎంఇఎస్, పిడబ్ల్యుడి, సిపిడబ్ల్యుడి., మరియు రైల్వేలయందు నమోదు చేయించుకొనియున్న తగిన తరగతి కంట్రాక్టర్లనుండి విశాఖపట్నం నందలి డబ్ల్యు ఆర్ మరియు డబ్ల్యు టిస్పెషన్ నకు, భద్రత మరియు పశువుల నిరోధించుటకు, ఫెన్సింగు వేయుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి. కంట్రాక్టువిలువ రు.0.66 లక్షలు. గత రెండుయేండ్లగా సి. ఇ. విశాఖపట్నం డివిజనునందు యెట్టిపనులు చేయని కంట్రాక్టర్లు తమ దరఖాస్తులో, తాము యితర డిపార్టుమెంటులందు నమోదు అయినట్టి ఉత్తరాల కాపీలు జతపర్చి పంపవలెను. పరియు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, అర్హత వివరములు, గడచిన 3 యేండ్లలోచేసిన పనుల వివరములు, మరియు సదరు పనులను ఆజమాయిషి చేసియున్న ఆఫీసర్ల హోదా వివరములుకూడా తెలుపవలెను.

కొత్త గవర్నరు శ్రీ కండూభాయ్ దేశాయ్ రాజధానీ నగరానికి విచ్చేసినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి స్వాగతమిచ్చిన దృశ్యం.

శాసనసభ స్పీకర్ అధికారాలు

(1వ పేజీ తరువాయి)

రాష్ట్ర శాసన సభ ప్రస్తుత నిబంధన క్రింది విధంగా వున్నది :—

శాసన సభ సమావేశాలను, ఒక రోజు లేదా రోజులో కొంత భాగానికి లేక ఒక గంటకు లేదా దీర్ఘకాలంవరకు వాయిదా వేసే విషయాన్ని సభాపతి నిర్ణయించాలి. ప్రభుత్వం అభ్యర్థనపైగాని లేక అనుమతిపైగాని ఏ సమావేశాన్ని ఏడు రోజులకు మించి వాయిదా వేయరాదు.

అడ్‌హాక్ కమిటీ ఈ నిబంధనను సవరించింది. శాసన సభ సమావేశాలు దీర్ఘకాలం వాయిదా పడవలసిన తేదీకి లేదా వ్యవధికి ముందు, సభాపతి సమావేశాన్ని పిలువవలసి చిలే సభ్యులకు 72 గంటలకు ముందుగా సాధారణ నోటీసు ఇవ్వాలి.

కోరం విషయంలోను, కోరం లేనందున సమావేశాన్ని వాయిదా వేసే విషయంలోను మద్రాసు శాసన సభ నిబంధనల పద్ధతిలో అడ్‌హాక్ కమిటీ రెండు కొత్త నిబంధనలు చేర్చింది.

కోరం విషయమై కొత్త నిబంధన ఇలా వున్నది :— శాసన సభ సమావేశమై తన అధికారాలను వినియోగించడానికి సభాపతి లేదా సమావేశానికి అధ్యక్షత వహించిన వ్యక్తితో సహా మొత్తం సభ్యుల సంఖ్యలో పదవవంతు కోరం వుండాలి.

కోరం లేక పోతే సభను వాయిదా వేయడానికి సంబంధించిన కొత్త నిబంధన :— కోరం లేదని సభాపతి దృష్టికి తీసుకువచ్చినప్పుడు ఆయన కోరం గంట మ్రోగించాలి. గంటమ్రోగిన తర్వాత 15 నిముషాల తర్వాత కూడా కోరంలేని పక్షంలో సభాధ్యక్ష స్థానంలో వున్న వ్యక్తి మరుసటిరోజుకు సభను వాయిదా వేయాలి.

అవిశ్వాస తీర్మానం

మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించే విషయంలో, అట్టి తీర్మానం ప్రతిపాదనకు మొత్తం సభ్యుల సంఖ్యలో అయిదవవంతుగాక, పదవవంతుకు తక్కువ గాకుండా సభ్యులు బలపరచాలని అడ్‌హాక్ కమిటీ నిర్ణయించింది.

బడ్జెట్‌పై చర్చ జరపడానికి ఈ క్రింది నిర్ణయాలు చేయబడినవి :—

(1) బడ్జెట్ ప్రవేశపెట్టడానికి, దానిపై సాధారణ చర్చను ప్రారంభించడానికి మధ్య నాలుగురోజులకు బదులు 48 గంటల వ్యవధికి తక్కువ గాకుండా వుండాలి.

(2) సాధారణ చర్చకు అయిదు రోజులు గాక ఆరురోజులు కేటాయించాలి.

(3) వివిధ శాఖల పద్దులపై వోటింగుకు 20 రోజులకు బదులు 22 రోజులు కేటాయించాలి.

ఒక మంత్రి తన శాఖ పద్దును ప్రతిపాదించినప్పుడే, ఆ ఏడాదిలో తన శాఖ నిర్వహించిన కార్యక్రమాలను సభవారికి వివరించే పత్రాన్ని కూడా అందజేయాలని కమిటీ నిర్ణయించింది.

కోత తీర్మానాలకు కేటాయించిన కాలపరిమితి దాటిన తర్వాత కూడా కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే సభాపతి అనుమతిపై కోత తీర్మానాల నోటీసులను స్వీకరించవచ్చును.

ఒక మంత్రి తన మంత్రిత్వ శాఖకు సంబంధించి ఉత్పన్నమైన వివాదాంశాలేవైనా వచ్చినప్పుడు వాటిపై విచారించడానికి కమిటీ సమావేశానికి ఆ మంత్రి హాజరు కావచ్చునా లేదా అనే విషయంపై అడ్‌హాక్ కమిటీ చర్చించింది. తన వాదాన్ని వివరించడానికి ఆ మంత్రికి అవకాశ మివ్వాలని కమిటీ భావించింది.

ఈ విషయంలో లోక్‌సభ పద్ధతిని అనుసరించాలని నిర్ణయించింది. చైర్మన్ అనుమతిపై మంత్రి తన వాదాన్ని వివరించడానికి వీలు కలిగించే విధంగా నిబంధనలలో తగిన అంశాన్ని చేర్చాలని నిర్ణయించింది.

ఈ కమిటీ ఈ క్రింది నిర్ణయాలు చేసింది.:—

(1) సభా కార్యక్రమాల సలహా సంఘం తొమ్మిది మందితోగాక 11 మంది సభ్యులతో ఏర్పాటుకు రావాలి.

(2) సభాకార్యక్రమాల సలహా సంఘం నివేదిక విషయంలో ఈ క్రింది కొత్త నిబంధన చేర్చాలి :

కమిటీ నివేదిక :—కమిటీ నిర్ణయించిన ఒక బిల్లు, లేదా కొన్ని బిల్లుల క్లాంబిల్‌ను సభా వాయిదుగాని లేక ఆయన స్థానంలో నియమితులైన మరే సభ్యుడుగాని సభ ముందిడు వుంచాలి.

(3) ప్రభుత్వ సంస్థల కమిటీ ఏర్పాటు విషయంలో పబ్లిక్ ఎక్కౌంట్సు కమిటీ సభ్యుల సంఖ్యను 24 నుంచి 20 కి తగ్గించడానికి, అంచనాల కమిటీ సభ్యుల సంఖ్యను శాసన సభనుంచి 18 కి బదులు 15 కు శాసన మండలినుంచి ఆరునుంచి అయిదుకు తగ్గించడానికి అడ్‌హాక్ కమిటీ నిర్ణయించింది.

(4) ప్రభుత్వ సంస్థలపై కమిటీ ఏర్పాటుకు, నిర్వహణకు సంబంధించిన నిబంధనలలో లోక్‌సభలో వలె 12 మంది సభ్యులను నియమించాలన్న అంశాన్ని చేర్చింది. (శాసన సభనుంచి 9 మంది, శాసన మండలినుంచి ముగ్గురు.)

(5) పిటిషన్ కమిటీ నిర్వహణకు సంబంధించిన నిబంధనలలో ఈ క్రింది అంశాలు చేర్చబడినవి :—

"శాసన సభకు సమర్పించబడిన ఒక పిటిషన్‌లో పేర్కొనబడిన విషయం ప్రజలకు సంబంధించి ముఖ్యమైనదని సభాపతి భావిస్తే, దాన్ని ఆయన పిటిషన్ల కమిటీకి పంపాలి. తనకు పంపబడిన ప్రతి పిటిషన్‌ను ఆ కమిటీ పరిశీలించి వీలైనా వాస్తవమైన ఇబ్బందులు వున్నట్లు, కనుగొంటే తగు చర్యతీసుకోవలసిందిగా ఆ కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేయవచ్చును."

(6) లోక్‌సభా నిబంధనలోని 329 వ నిబంధన పద్ధతిలో, అవసరమని భావించినప్పుడు సభాపతి నిబంధనల కమిటీని ఏర్పాటు చేయగలిగే విధంగా సభా నిబంధనలలో ఒక అంశాన్ని చేర్చాలని కమిటీ నిర్ణయించింది.

(7) లోక్‌సభ నిబంధనావళి పద్ధతిలో సభా కమిటీ విధులను నిర్వచించాలి.

(8) సభా కమిటీ అనుసరించవలసిన విధానం ఈ క్రింది విధంగా పేర్కొనబడింది :—

"సభా కమిటీ సిఫారసులను సభాపతి పరిశీలించిన తర్వాత సభా కమిటీ చేసిన సిఫారసులను అమలు పరచేందుకు ప్రభుత్వంపై తగు చర్య తీసుకోవచ్చును.

ఏ సభ్యుడు కూడా ఏ విషయాన్నిగాని 24 గంటల ముందు నోటీసు ఇవ్వకుండా సభలో లేవనెత్త కూడదు. అసాధారణ సందర్భాలలో సభాపతి అనుమతి ఇచ్చిన పక్షంలోనే సభ్యుడు ఏ విషయాన్నయినా ప్రస్తావించవచ్చును.

తీపికబుర్లు! తాగి ఆరుగురి మృతి

సేలం, ఏప్రిల్ 12: సేలంజిల్లాలోని చిన్నకరప్పాలయం గ్రామంలో రెండు రోజుల క్రితం కొంతమంది తీపికబుర్లు త్రాగిన ఫలితంగా ఆరుగురు మరణించారు.

త్రాగిన వారిలో నలుగురిని ఆసుపత్రిలో చేర్చారు.

సైనిక పరిశ్రమలకు ప్రభుత్వ ప్రోత్సాహం

లఘు పరిశ్రమలనుంచి కొనుగోలుకు 58 వస్తువులను కేటాయిస్తూ ఆదేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 11: ప్రభుత్వ శాఖలకు అవసరమైన వస్తువులను, సరకులను స్థానిక పరిశ్రమలనుంచి వీలైనంతవరకు కొనుగోలు చేయాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది.

స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించడానికి గాను రాష్ట్రప్రభుత్వం యీ చర్యను తీసుకుంది.

స్థానిక పరిశ్రమలనుంచి కొనే వస్తువుల విషయంలో యీ క్రింది పద్ధతి అనుసరించాలని కూడా యీ ఉత్తర్వులో పేర్కొన్నారు.

(1) దిగుమతి చేసికొనేవాటికంటే, దేశంలో తయారయ్యే సరకులకు 15 శాతం ఎక్కువ ధర ఇవ్వవచ్చు.

(2) దేశంలో ఇతర ప్రాంతాలలో తయారయ్యేవాటికన్నా, రాష్ట్రంలో తయారయ్యే వస్తువులకు ఐదు శాతం హెచ్చుధరయివ్వవచ్చు.

(3) లఘు, గృహ పరిశ్రమలలో తయారయ్యే వస్తువులకు పదిశాతం హెచ్చుధర యివ్వవచ్చు.

(4) ఇతర పరిశ్రమలలో వాటికన్నా, సహకార సంఘాలు తయారుచేసే వస్తువులకు ఐదుశాతం అధికధర యివ్వవచ్చు.

(5) ఇండియన్ స్టాండర్డ్ సంస్థ ప్రమాణాలను పాటించని సరకులకన్నా, యీ ప్రమాణాలను పాటిస్తూ, రాష్ట్రంలో తయారు చేసే వస్తువులకు రెండుశాతం హెచ్చుధర యివ్వవచ్చు.

ఈ క్రింది 58 సరకులను ప్రత్యేకించి లఘుపరిశ్రమలనుంచి మాత్రమే కొనాలని ఈ ఉత్తర్వులో పేర్కొన్నారు.

పెన్‌హోల్డర్లు, పెన్‌రాక్స్, చేతికాగితం, కర్రతో చేసే ట్రేలు, కర్రరోలర్లు, పెన్ కుషన్లు, స్టేషనరీ పెట్టెలు, కర్రప్యాకింగ్ పెట్టెలు, బూట్లు, చెప్పులు, అల్యూమినియం పాత్రలు, డ్రాయింగ్ బోర్డులు, సర్వే పరికరాలు, ఫినైల్, సైకిళ్లు, సైకిళ్ల విడిభాగాలు, కుట్టుమెషిన్‌లు, బూట్‌పాలిష్, వాషింగ్ సోప్, రాగితీగ, సుద్ద, కాటన్, ఉలెన్ సాక్స్, సిరా, ఆయిల్ కేన్స్, ఉక్కుసామానులు, కుర్చీలు, మడతకుర్చీలు, తాలుపెట్టెలు, తాలువంచీలు, డస్ట్‌బిన్‌లు, మంగుళూరు యిటుకలు, పెంకులు, కమ్యూనిటీ రేడియో సెట్లు, రేడియో విడిభాగాలు మొదలైనవి.

పై వస్తువులను లఘుపరిశ్రమల నుంచి మాత్రమే కొనాలని, వాటిని కొనడంలో ధరల విషయమై పేర్కొన్న సూచనలను పాటించాలని కోరారు.

చల్లపల్లిలో నవమి వత్సవాల తగాదా

కొట్లాటలో అతివాద కమ్యూనిస్టు మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 12: కృష్ణాజిల్లాలోని చల్లపల్లి గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల నిర్వహణలో రెండు వర్గాల మధ్య కొట్లాటలు జరిగిన ఫలితంగా ఒక అతివాద కమ్యూనిస్టు మరణించినట్లు యిప్పటికి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఏ. సుబ్బారావు నాయకత్వాన హరిజనులూరా వారిని మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ శేషయ్య నాయకత్వానలవారు శ్రీరామనవమి ఉత్సవాలలోనికి రానివ్వలేదట.

అంత శ్రీ సుబ్బారావు జట్టువారు మరొక పందిట్లో శ్రీరామనవమి ఉత్సవాలు జరుపుకొని పూజలు భజనలు చేయటానికి పక్క గ్రామంనుండి హరిజనులను తీసుకునివచ్చారట.

అంతకోపోద్రిక్తుడైన శేషయ్య జట్టువారు సదరు పందిరిమీద పడికొట్టగా, శ్రీ సుబ్బారావు (పి.టి.ఐ.) మరణించినట్లు తెలుస్తున్నది.

10 వేల టన్నుల సున్నపు రాయిపొడి సప్లయి

బెంగుళూరు సంస్థతో రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ ఒప్పందం

హైదరాబాద్, ఏప్రిల్ 11: కర్నూలు జిల్లాలో రామతీర్థం నుంచి తవ్వినున్నపు రాయి పదివేల టన్నులమేరకు సప్లయి చేయడాని బెంగుళూరులోని ఒక ప్రయివేటు కంపెనీతో, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ యిటీవల ఒక ఒప్పందం కుదుర్చు కున్నది.

రాష్ట్రంలో ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, విశాఖపట్నం, కడప, కర్నూలు జిల్లాలలో సున్నపురాయి విరివిగా లభ్యమవుతుందని, రామతీర్థం గనులలో సున్నపురాయి పొడిరూపంలో లభిస్తుందని, దీనిని భూమిని పదునుచేయడానికిగాను ఉపయోగించ వచ్చునని కార్పొరేషన్ నేడిక్కడ విడుదల చేసిన పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

మోహరంఊరేగింపు ప్రమాదంలో స్త్రీ మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 10: విన్న సాయంత్రం మొహరం పూరేగింపులో ఏనుగు కాళ్ళకిందపడిన లాల్బీ అనే స్త్రీ అప్పుడే మరణించింది. గాయాలు తగిలిన మరో స్త్రీ, మహిళలు యిప్పుడు కోలుకొంటున్నారు.

రాణి అనే ఏనుగు నెహ్రూ జూలాజికల్ పార్కుకు చెందినది. ఆ ఏనుగు చాలా మంచిదనీ, 10 సంవత్సరాలుగా అనేక పూరేగింపులలో పాల్గొంటూ, మంచిపేరు తెచ్చుకున్నదనీ జంతుప్రదర్శనశాల అధికారి మజీదుద్దీన్ పేర్కొన్నారు.

మార్చిలో ఇద్దరు అధికార్ల సస్పెన్షన్

అవినీతి నేరంపై

('ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11: అవినీతి నేరంపై 1968 మార్చినెలలో అనంతపూర్‌జిల్లాలోని ఒక రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌ను, మెదక్‌జిల్లాలోని ఒక పోలీసుసబ్‌ఇన్‌స్పెక్టర్‌నూ ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌పై క్రమశిక్షణా చర్యల నిమిత్తం జరపాలని, సబ్ ఇన్‌స్పెక్టర్‌పై పోలీసుశాఖలోనే విచారణ జరగాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7, మ॥ 1_50, రా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1_30, రా॥ 6, రా॥ 8.]

ఆదివారం, ఏప్రిల్ 14

హైదరాబాద్-ఎ

(405.4 మీ)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 7.15 సంగీతశిక్షణ 7.30 అమరవాణి 7.45 సుప్రభాతం 7.55 వార్తా సమీక్ష 8.30 గ్రామం

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగనాథ్ 1.40 చిత్రసీమ 2.00 చిత్రసీమ 2.15 బాలానందం 3.00 నాటకం

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయం విషయాలు 7.15 పిలుపులు 7.30 చిత్రసీమ 7.45 తీరుబడిలేని జీవితం 8.15 మీ. ఎస్. సుబ్బులక్ష్మి 8.20 మనవాళ్ళు 8.30 చిత్రసీమ 9.15 పిల్లలందరి కథ 9.45 విజయవాడకథ 10.40 జనగణమన.

హైదరాబాద్-బి

కడప (333.3 మీ)

విశాఖపట్నం (322.6 మీ)

సా. 5.55 నుండి రా. 10.40 వరకు

(283 మీ)

మ. 2.00 చిత్రవళి 2.20 సంగీత్.

రా. 7.30 సర్దా 8.00 పాశ్చాత్యసంగీతం 8.30 వయొలిన్ 9.00 చిత్రవళి 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి సుధ 6.50 వాద్యసంగీతం 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 8.30 బొమ్మరిల్లు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగనాథ్.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయవార్తలు 6.15 సత్యనారి 6.45 జానపదగీతాలు 7.15 పెద్దబాలశిక్ష 7.15 కంప్లీమెంట్స్ 7.45 సరదాసరదాగా 8.00 చిత్రతరంగిణి 8.15 వ్యాయామము 8.30 జాకర్ అలీఖాన్, సలామత్ అలీఖాన్ 9.15 గ్రామం 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.00 వేణువు 7.30 చిత్రగానం 8.00 ఎ. పద్మజ, పి. లత 8.15 మృదంగం 10.30 సుప్రభాతం.

మ. 12.00 గ్రామం 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 పిల్లల 1.30 వయోలిన్ 1.45 చిత్రగానం 2.10 పిల్లలు 3.00 శ్రోతల కోరిక పాటలు 3.30 నాటక సప్తపాలు 4.30 గ్రామం

సా. 5.30 చిత్రగానం 6.30 పిల్లల వయోలిన్ 6.45 చిత్రగానం 8.00 గ్రామం 10.30 పిల్లల 11.00 జనగణమన.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 15

Applications are invited for undermentioned posts. Age as on 1.1.68 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates, except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 13th May, 1968 (27th May, 1968 for applicants from abroad and for those residing in the Andamans & Nicobar, Lacadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Post at S. No. 9 permanent. Posts at S. Nos. 1 to 8 and at S. Nos. 15 to 21 temporary but likely to be retained on permanent basis. Posts at S. Nos. 10 to 14 temporary but likely to continue indefinitely.

The post at Madras at S. No. 10 reserved for Scheduled Castes candidates. Post at S. No. 12 reserved for Scheduled Castes/Scheduled Tribes candidates. If suitable candidates from such communities are not available, the above posts are to be treated as unreserved.

1. One Principal Scientific Officer, Naval Physical Laboratory, Ministry of Defence. Pay Rs. 1100—50—1200—100—1500. Age preferably below 45 years. Qualifications essential (i) Second class Master's degree in Physics of a recognised university or equivalent. (ii) About six years' experience in research and development work in underwater acoustics or in acoustic transducer system, of which at least three years must be in a responsible directing and administrative capacity.

2. One Senior Scientific Officer, Grade I, Defence Electronics Research Laboratory, Hyderabad, Ministry of Defence. Pay Rs. 700—50—1250. Age preferably below 40 years. Qualifications essential (i) Second class Master's degree in Physics (with Wireless as special subject) or Second class degree in Telecommunication Engineering or equivalent. (ii) About four years' experience in the design, development and evaluation of H.F. and V.H.F. Antenna Systems.

3. One Senior Scientific Officer, Grade I, Naval Physical Laboratory, Ministry of Defence. Pay Rs. 700—50—1250. Age preferably below 40 years. Qualifications essential (i) Second class Master's degree in Physics of a recognised university or equivalent. (ii) About four years' experience in research and development in acoustic transducer systems or underwater acoustics.

4. Two Senior Scientific Officers, Grade II, Armaments Establishments, Director General of Inspection, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) Second class degree in Mechanical/Electrical Engineering of a recognised university or equivalent. (ii) About two years' experience in inspection and/or development of armament stores.

5. One Senior Scientific Officer, Grade II, Defence Electronics Research Laboratory, Hyderabad, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) Second class Master's degree in Physics (with Electronics as special subject) or Second class degree in Telecommunication Engineering or equivalent. (ii) About two years' experience in the design, development and evaluation of U.H.F. and V.H.F. Antenna Systems.

6. One Senior Scientific Officer, Grade II, Naval College of Engineering, I.N.S., Lonawala, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least a second class degree in Mechanical/Aero Engineering or Marine Engineering of a recognised university or equivalent. (ii) About two years' experience in teaching or research or design/development work in Marine/Mechanical/Aero Engineering.

7. One Junior Scientific Officer, Chief Inspectorate of Metals, Ishapore, Ministry of Defence. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age prefrably below 30 years. Qualifications essential: Second class degree in Metallurgical Engineering of a recognised university or equivalent.

8. One Junior Scientific Officer, Armed Forces Medical College, Poona, Ministry of Defence. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age preferably below 30 years. Qualifications essential (i) Second class Master's degree in Physics (with Electronics as special subject) or Second class degree in Telecommunication Engineering of a recognised university or equivalent.

9.

లూనా 14 ప్రయోగం

చంద్రుని కక్ష్యలో చేరిక

మాస్కో, ఏప్రిల్ 11: లూనా—14 వ్యోమనౌక చంద్రుని కక్ష్యలోనికి ప్రయోగించబడిందని, కృత్రిమ ఉపగ్రహంగా అది పరిభ్రమిస్తూ వుండగలదని, టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించింది. ఈ వ్యోమనౌక నిన్న కక్ష్యలోనికి ప్రయోగించబడిందని ఆ వార్తా సంస్థ వివరించింది.

ఈ వ్యోమనౌకలో మనుషులెవరూలేరు. గత సోమవారం నాడు ఒక రహస్య స్థలంనుంచి యిది అంతరిక్షంలోకి ప్రయోగించబడింది. బహుశా ఆసియాలోని సోవియట్ భూభాగంలో ఒక చోటనుంచి యీ ప్రయోగం జరిగివుండవచ్చునని భావింపబడుతున్నది.

ఈ వ్యోమనౌక చంద్రుని చుట్టూ వలయాకారంగా పరిభ్రమించి, మరల్కి తరగా భూమికి తిరిగి రావాలన్నది ప్రయోగం వెనుక ఉద్దేశ్యమని మాస్కోలోని పెక్కుమంది పరిశీలకులు యింతకు మునుపే జోస్యం చెప్పారు. ఇదే జరిగితే ఈ ప్రయోగం చాలా అపూర్వమైనదిగా పేర్కొనవచ్చును.

—:o:—

భారత్-బర్మా సరిహద్దు సమస్య

సర్వేయర్ జనరల్స్ నివేదిక ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: భారత బర్మా దేశాలమధ్య సరిహద్దును గుర్తించే కార్యక్రమం పై రెండు ప్రభుత్వాల సర్వేయర్ జనరల్స్ సమర్పించిన నివేదికను భారత బర్మా సంయుక్త సరిహద్దు సంఘం నిన్న డెహరాడూన్‌లో జరిపిన సమావేశంలోఆమోదించింది.

ఈ కార్యక్రమాన్ని ఎలా అమలు చేయాలనే అంశంపై రంగూన్‌లో జరిగే రెండవ సమావేశంలో పరిశీలిస్తారు.

హైదరాబాదులో ఈ 10 వ తేదీన జరిగిన దేశోద్ధారక వర్ధంతి సభలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం. వేదికపై న్యాయమూర్తి శ్రీ వల్లూరి పార్థసారథిని కూడా చూడవచ్చు. సభకు మంత్రులు, తదితర ప్రముఖులు హాజరయ్యారు.

వార్సాలో చర్చలకు అమెరికా అభ్యంతరం

వాషింగ్టన్, ఏప్రిల్ 11: వియత్నాం శాంతి ప్రాథమిక చర్చలు వార్సాలో జరగాలనిఉత్తర వియత్నాం చేసిన ప్రతిపాదనకు అమెరికా నేడు అభ్యంతరం తెలిపింది. ఒక తటస్థ ప్రాంతంలో ఈ చర్చలు జరగాలని అమెరికా కోరింది.

ఈ చర్చలు జరపడానికి అమెరికా పెక్కు తటస్థ దేశాలను ప్రతిపాదించిందని, వాటికి హనోయ్ యింతవరకు సమాధానమివ్వలేదని వైట్‌హౌస్ పేర్కొన్నది.

అధ్యక్షుని ప్రతినిధి శ్రీ జార్జిక్రిస్టియన్ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ, వార్సాలో చర్చలు జరపాలని ఉత్తరవియత్నాం చేసిన ప్రతిపాదన, తటస్థ ప్రాంతంలోచర్చలు జరగాలన్న అమెరికా ఉద్దేశానికి అనుగుణంగా లేదని పేర్కొన్నారు. అయితే వార్సాలో చర్చల ప్రతిపాదనను అధ్యక్షులు జాన్సన్ తిరస్కరించి చివరి లేదీ స్పష్టంగా చెప్పడానికి ఆయన నిరాకరించారు.

కాంగ్రెస్ సంస్థలో క్రమశిక్షణ రక్షణకు కఠినతర చర్యలు

కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప వివరణ

బొంబాయి, ఏప్రిల్ 11: పార్టీ క్రమశిక్షణకు అవిధేయంగా ప్రవర్తించిన కాంగ్రెస్ వాదులపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు గైకొనాలని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నేడిక్కడ చెప్పారు.

కాంగ్రెస్ సంస్థలో పెరుగుతున్న క్రమశిక్షణారాహిత్యాన్ని ధైర్యంతో ఎదుర్కొని క్రమశిక్షణారాహిత్యానికి బాధ్యులైనవారికి సంస్థలో స్థానం లేకుండా చేయడానికి చర్యలు గైకొనాలని ఆయన అన్నారు.

బొంబాయి ఏ. సి. సి. కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తూ వివిధ పుత్రులుగలవారు ఒకప్పుడు కాంగ్రెస్‌చే ఆకర్షించబడ్డారనీ, యిప్పుడు కొన్ని ప్రాంతాలలో దొంగ సభ్యత్వాలుండడం విచారకరమని ఆయన పేర్కొన్నారు.

భాషాదురభిమానాన్ని, ప్రాంతీయతత్వాన్ని, వేరుబాటు శక్తులను సర్వ శక్తులతో నిరోధించాలని ఆయన ఉద్బోధించారు.

మద్యనిషేధం కోసం 25 సంవత్సరాలు కృషి చేసిన అనంతరం మైసూరులో మద్య నిషేధం రద్దు చేయబడిందని ఆయన అన్నారు. అందుకోసం తాము విచారించడం లేదని విశ్వాసంలేని కాపుసారా తయారీని అనుమతించేబదులు ఆలపాటున్నవారికి శుభ్రమైన మద్యం అందజేయడమే మంచిదని ఆయన పేర్కొన్నారు.

30 లక్షలు విలువ చేసే దొంగ వస్తువుల స్వాధీనం

బొంబాయిలో సంఘటన

బొంబాయి, ఏప్రిల్ 11: దక్షిణబొంబాయిలోని కొలబా ప్రాంతంలో సెంట్రల్ ఎక్సైజుకలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, రు. 30 లక్షలు విలువచేసే బంగారం, చేతి గడియారములు నిన్న రాత్రి స్వాధీనం చేసుకున్నారు.

దొంగతనంగా రవాణా అయిన వస్తువులను గూర్చి అందిన సమాచారాన్ని పురస్కరించుకుని సెంట్రల్ ఎక్సైజు అధికారులు కొలబాలోని చిత్తడి నేలలో వెదుకగా, పిలాంట్‌బందర్ రోడ్డుకు ఆవల సముద్రపు టొడ్డున వారికి బంగారం పట్టుబడింది.

నగరంలోని ఒక రహస్య ప్రాంతానికి రవాణా కావడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో ఈ వస్తువులు పట్టుబడ్డాయి. ఈ సందర్భంలో ప్రశ్నించడానికి ఒక వ్యక్తిని నిర్బంధించారు.

ఒక నాటు పడవలో యీ వస్తువులు అక్కడకు రవాణా అయినట్లు తెలిసింది. వీటిలో రు. 5½ లక్షలు విలువచేసే 5500 చేతి గడియారములు, రు. 24½ లక్షలు ఖరీదు చేసే 11,500 తులముల బంగారం ఉన్నాయి.

జమాబందీ జులై నుంచి జరపాలి

కృష్ణాజిల్లా గ్రామోద్యోగుల సంఘం విజ్ఞప్తి

బందరు, ఏప్రిల్ 11: 1376—37 ఫసలీజమాబందీలు మే—జూన్ నెలలో కాక, జూలైనుంచి జరిపించే లాగున ఉత్తర్వులు జారీచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ కృష్ణా జిల్లా గ్రామోద్యోగుల సంఘం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

శ్రీ జె. వి. ఆర్. గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన గుడివాడలో వార్షిక మహాసభ జరిగింది.

గ్రామోద్యోగులు అడవులు భూమికిస్తు లెక్కల తయారీలోనూ, మామూళ్ళ వసూలులోనూ, ఇప్పటి వరకు ఉంటున్నందువలన మే—జూన్ మాసాలలో రెండేళ్ళ జమాబందీ లెక్కల తయారు చేయడం సాధ్యంకాదనీ, రాష్ట్ర సంఘంకూడా ప్రభుత్వంవారిని కలుసుకుని జూలై నెలనుండి జమాబందీలు జరిపించాలని కోరారు.

శ్రీ యు. వి. కె. ఎల్. నరసింహారావు నివేదిక సమర్పించారు. శ్రీయుతులు నందివాడ నారాయణరావు, ఎన్. ఎస్. ఎల్. ఎస్. ఆచారి, జి. ఎస్. ప్రసాదరావు ప్రసంగించారు.

సంఘ నూతన కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు. అధ్యక్షుడు—శ్రీ ఎం. గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు—శ్రీ పి. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి— శ్రీ ఎన్. ఎస్. ఎల్. ఎస్. ఆచార్య, కార్యదర్శులు— శ్రీ యు. వి. కె. ఎల్. నరసింహారావు, సహాయ కార్యదర్శి: యు. వి. కె. మోహనరావు.

స్టాండింగ్‌కౌన్సిలర్లుగా దిగువ సభ్యులు ఎన్నికయ్యారు: శ్రీయుతులు ఎం. గోపాలకృష్ణ మూర్తి, యు. వి. కె. ఎల్. నరసింహారావు, డి. ఎస్. రామారావు, బి. వి. సత్యనారాయణ రావు, జి. పి. ప్రసాదరావు. (స్వ. వి.)

ఉజ్జయినిలో కుంభమేళా

ఏప్రిల్ 13 న ప్రారంభం

25 లక్షలమంది యాత్రికులు వచ్చే సూచన

ఉజ్జయిని, ఏప్రిల్ 11 : ఏప్రిల్ 13 శనివారంనుంచి ప్రారంభమయ్యే "కుంభమేళా" ఉత్సవాలకు 30 వేల మంది సాధువులతోపాటు 25 లక్షలమంది యాత్రికులు ఇక్కడకు రాగలరని అంచనావేశారు.

యాత్రికులకు మరిన్ని సౌకర్యాలను సమకూర్చడానికి దాదాపు కోటి రూపాయలను ఖర్చుపెట్టారు. ఈ కుంభమేళా ఉత్సవం సింహరాశిలో గురువు ప్రవేశించడంతో సహా పది శుభప్రదమైన అంశాలు కలిసి నప్పుడు ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి వస్తుంది. అయితే ఇంతవరకు ఇక్కడకు వచ్చిన సాధువుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నది. ఒక సిద్ధాంతం ప్రకారము ఈ పది శుభప్రదమైన అంశాలు 1969లోనే కలుస్తాయి కాబట్టి ఈ ఏడాది ఉత్సవంలో పాల్గొనరాదని దేశంలోని కొన్ని ప్రముఖ మఠాలు నిర్ణయించినందువల్ల వచ్చిన సాధువుల సంఖ్య తగ్గిపుంటుంది.

విజయవాడ పాలిటెక్నిక్‌కు పరీక్షలలో ప్రథమ స్థానం

వార్షికోత్సవ సభలో ప్రిన్సిపాల్ వెల్లడి

విజయవాడ, ఏప్రిల్ 11: ఆంధ్రప్రదేశ్‌లోని పాలిటెక్నిక్ కళాశాలల్లో 1966—67 పరీక్షలలో విజయవాడలోని పాలిటెక్నిక్ కళాశాల పరీక్ష ఫలితాలను బట్టి ప్రప్రథమ స్థానం సాధించుకొంది. సివిల్ ఇంజనీరింగ్‌లో 89.96 శాతం ఫలితం సాధించుకొని రాష్ట్రంలో ప్రథమ స్థానం ఆక్రమించుకొన్నది. మెకానికల్ ఇంజనీరింగ్‌లో యీ కళాశాల ఫలితాలలో రాష్ట్రంలో ద్వితీయస్థానం సాధించుకుంది. ఈ రోజు కళాశాల ప్రిన్సిపాల్ ప్రకటించిన వార్షిక నివేదికలో యీ విషయం బహిర్గతమైంది.

విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇంజనీయరింగ్ విద్యార్థుల సంఘ 22 వ వార్షికోత్సవ సభ యీ రోజు సాయంత్రం కళాశాల ఆవరణలో ప్రశాంతంగా జరిగింది. శ్రీ నార్ల వెంకటేశ్వరరావు (ఎం. పి.) వీడ్కోలు ప్రసంగం చేశారు. శ్రీమతి సులోచనార్ల బహుమతిప్రదానం చేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జేసుదాస్‌డేవిడ్ స్వాగతం పలికి వార్షిక నివేదిక సమర్పించారు. విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. విజయవర్గేష్, క్రీడాసంఘ కార్యదర్శి శ్రీ వై. గాంధి తమ నివేదికలు సమర్పించారు. జూనియర్ తరగతుల విద్యార్థుల తరపున శ్రీ జి. జనార్దనరావు, ఫైనల్ తరగతి విద్యార్థులకు వీడ్కోలు చెప్పారు. ఫైనల్ తరగతి విద్యార్థుల తరపున శ్రీ ఎం. సత్యనారాయణ జూనియర్ తరగతుల విద్యార్థులకు కృతజ్ఞత తెలియజేశారు. శ్రీ పి. ఎస్. ఆర్. మోహనరావు వందన సమర్పణ చేశారు. అనంతరం విద్యార్థులు 'మాస్టర్జీ', 'పెండింగ్‌ఫైల్సు' నాటికలు చక్కగా ప్రదర్శించారు. బుర్ర కథాగానం కూడా జరిగింది.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జేసుదాస్‌డేవిడ్ తమ వార్షిక నివేదికలో గత సంవత్సరంలో కళాశాల యంత్ర పరికరాలకు, కుర్చీలు బల్లలకు మరో 50 వేల రూపాయలు ఖర్చు చేయబడిందని అలాగే జూనియర్ టెక్నికల్ స్కూలుకు మరో 23 వేల రూపాయలు వెచ్చింపబడిందని తెలియ చేశారు. అయితే పాదువు ఉద్యమ ఫలితంగా కళాశాల అవసరాలకు అధనపు గ్రంథాలు మాత్రం కొనటానికి అనుమతి లభించలేదని ఒక వెయి రూపాయలు ఖరీదు చేసే మాగజైనులు మాత్రమే కొనగలిగాము అని విషదం చేశారు.

విద్యార్థులకు హితవు చెబుతూ కళాశాల విడచినా ఎ. ఐ. ఎం. ఐ. కోర్సుగాని, డిగ్రీ కోర్సు కాని కొనసాగిస్తూ నిరుద్యోగ పరిస్థితి కంటే మెరుగు పడే సమయానికి అర్హత యోగ్యత కల పట్టభద్రులు కావలసిందిగా ప్రిన్సిపాల్ శ్రీ జేసుదాస్‌డేవిడ్ ప్రబోధించారు.

స్వంత పరిశ్రమ నెలకొల్పుకొని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఉదారంగా యిస్తున్న పరపతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇంజనీయర్లకు ఎంతో అవసరమున్న ఆఫ్రికా అరబు దేశాలకు కొంత కాలమైన పనిచేసిందిగా ఆయన సలహా యిచ్చారు.

వీడ్కోలు ప్రసంగం చేస్తూ శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, మన దేశంలో ఇంజనీయర్లు చక్కగా సూట్లు, కాలరు ధరించి కుర్చీలో కూర్చొని వ్రాసుకోవటం, ఫైలు చూపు కోటం మాత్రమే చేస్తారు గాని కష్టపడే కార్మికుని లాగా పని చేయటం న్యూనతగా భావిస్తున్నారని, అందువల్లనే మన దేశంలో పరిశ్రమలు అభివృద్ధి చెందవలసినంతగా అభివృద్ధి చెందలేదు అన్నారు. జర్మనీ, జపాన్ దేశాలలో అలా కాక మేనేజర్లు కార్మికుని దుస్తులు ధరించి ప్రథమ కార్మికులుగా (కార్మికుడు నెం. 1) అనే బాడ్జీ ధరించి పర్కు షాపులో ఎంతో బిచ్చికంగా సంతోషంగా ఉత్సాహంగా కష్టించి పని చేయటం తాము స్వయం మునా చూచామన్నారు.

స్వాతంత్ర భారతం స్థాపించిన యిటువంటి సంస్థలను చూచి నప్పుడు రేపటి భారత స్వరూపం యీనాటి యిటువంటి సంస్థలలో తమకు ప్రతిబింబిస్తున్నాయి అన్నారు. కళాశాల విద్యార్థులకు తమ ఆశీస్సులు కళాశాల విడిచి పోతున్న విద్యార్థులకు తమ శుభాకాంక్షలు అందచేశారు.

రామ భక్తుల ఊరేగింపుపై రాళ్ళు

హైదరాబాద్, ఏప్రిల్ 11: కర్నూలు జిల్లా ఆత్మకూరులో మంగళవారంనాడు, మత సంబంధమైన ఒక వూరేగింపుపై ఒక మసీదుకు నూరు గజాల దూరంనుంచి రాళ్లు రువ్వబడిన కారణంగా, వూరేగింపులో పాల్గొంటున్నవారు తాము వూరేగిస్తున్న శ్రీరాముని విగ్రహాన్ని వదిలివేసి, భయవిహ్వలులై పారిపోయారని, నేడిక్కడ పోలీసు ప్రధాన కేంద్రానికి వార్త అందింది.

క్షణనిధికి మహారాష్ట్ర పరిషత్ విరాళం

హైదరాబాద్, ఏప్రిల్ 11: మహారాష్ట్ర సాహిత్య పరిషత్ తరపున జాతీయ రక్షణనిధికి 50 వేల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి శాసన సభ ఉపసభాపతి శ్రీ వాసుదేవనాయక్ బహూకరించారు.

నాల్గవ ప్రణాళిక విషయమై అనుసరించదగ్గ వైఖరి

మే 17, 18 తేదీలలో జాతీయాభివృద్ధి మండలి పరిశీలన: డి. ఆర్. గాడ్గిల్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: నాలుగవ ఐదవర్ష ప్రణాళిక విషయంలో అనుసరించదగు వైఖరిని వివరించే పత్రాన్ని పరిశీలించేందుకు జాతీయాభివృద్ధి మండలి మే నెల 17, 18 తేదీలలో సమావేశమవుతుంది.

ప్రణాళిక సంఘ సమగ్ర సమావేశం నేటి మధ్యాహ్నం ఈ పత్రాన్ని పరిశీలించిన అనంతరం, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు డా: డి. ఆర్. గాడ్గిల్ జాతీయాభివృద్ధి మండలి సమావేశమయ్యే విధానం తెలియచేశారు.

ఈ మధ్యాహ్నం జరిగిన ప్రణాళిక సంఘ సమావేశానికి, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి (సంఘ అధ్యక్షురాలు), ఉపప్రధాన మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ హాజరయ్యారు. నాలుగవ పంచవర్ష ప్రణాళిక విషయంలో అనుసరించదగు వైఖరిని వివరించే పత్రంపై ప్రణాళిక సంఘ సమగ్ర సమావేశం కొన్ని సూచనలు చేసింది. ఆ పత్రాన్ని రెండుమూడు రోజులలో సవరిస్తారు. సవరించబడిన దుసాయిదా ఈ నెలాఖరులోగా కేంద్రమంత్రివర్గం ముందుకు వస్తుంది.

జాతీయాభివృద్ధి మండలి మేనెలలో సమావేశమైనప్పుడు ఈ పత్రానికి తుదిరూపం యివ్వడమేకాక, కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంబంధాలను వివరించే పత్రాలను కూడా పరిశీలిస్తుంది.

ప్రణాళిక విషయంలో అనుసరించదగు వైఖరిని గూర్చి తయారైన పత్రాన్ని వివిధ కేంద్రశాఖల కార్యదర్శులు నేడు ప్రణాళిక సంఘ సమావేశానికి పూర్వం పరిశీలించారు. విభాగాన్ని మీరు వివరంగా చేసిన కొన్ని వ్యాఖ్యలు పత్రంలో పొందుపరచడానికి ప్రణాళిక సంఘం ఆమోదించింది.

ప్రణాళిక ప్రమాణం విషయంలో ఇదివరకే తుదిరూపం నిరూపణేదని గా గుర్తించవలసిందిగా దేశాలు, జాతీయాదాయం పెరుగుతూ ఏ ప్రమాణంలో పెరగాలన్న విషయాన్ని చేయబడిన సూచనలు ప్రాతిపదికగా ప్రణాళిక అమలుకాలం ప్రమాణానికి సంబంధించి ప్రణాళిక సంఘపరిశీలకులు ప్రత్యామ్నాయ అంచనాలను సమర్పించారు.

వివిధ ప్రమాణాలలోని ప్రణాళికలు అనుసరించదగ్గ వైఖరిని కూడా విస్తృతంగా జరిగింది.

ప్రణాళిక సంఘ సమగ్ర సమావేశం ప్రారంభించిన సందర్భంలో కొదిసేపటివరకు సంఘ ఉపాధ్యక్షుడు తెలియ జేశారు.

ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌చేత ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయిస్తున్న దృశ్యం

సినీమా తార షిలి చెప్పుచున్నది:
'నా సౌందర్య పోషణకోసం లక్స్‌నే వాడతాను'

మీ సౌందర్యం కూడా ముఖ్యమే... దానికి వాడదగినది అదే: శుద్ధమైన, సొబగుగల లక్స్ టాయ్‌లెట్ సబ్బు. గత్తెన షిలి కలాలంపుక్కరు: "ఈ రంగులలోని రెండిటిలోను గంధి లక్స్ ఒక్కటే. మరి మనోజ్ఞకరమైన పరిమళం కూడాను"



లక్స్ టాయ్‌లెట్ సబ్బు
సినీమా తారలకు సౌందర్యమునిచ్చే సబ్బు

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

DRINK
KOSY-KOOLA
DELICIOUS SOFT DRINK
TABLETS

కోసి-కూలా
త్రాగండి
రుచ్యమైన తీయని పానీయమిచ్చు
బిళ్ళలు

Mfg. by: KOSY-KOOLA PRIVATE LIMITED
1, PRABHAT NAGAR, JOGESHWARI (WEST) BOMBAY-60 (M.S.)
ఆంధ్ర రాష్ట్రమునకు డిస్ట్రిబ్యూటర్సు: సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు, రాజగోపాల్ పేటి, విజయవాడ-1.
తెలంగాణ ప్రాంతము: ఫార్మా ట్రేడర్స్, హైదరాబాద్, కందస్వామి రోడ్, సుల్తాన్ బజార్, హైదరాబాద్.
ప్రముఖ స్టోర్సు లన్నింటిలో లభించును.

అది యేటి ఇల్లు బిడ్డపాపలేని ఇల్లు
అది యేటి పాప ఆటపాట లేని పాప
అది యేటి ఆట ప్యారీస్ మిఠాయిలేని ఆట

ఊఁహ్.... ప్యారీ మిఠాయిలు ఎంతైనా అనివార్యమైనవి. ఎంతో రుచికరంగా పుష్టికరంగా వుంటాయి. పిల్లలతోపాటు మీరూ పంచుకోండి-అప్పుడు తెలుస్తుంది. జీవితంలో ఎంత విలాసంగా వుంటుందో

క్రొత్తరకాలు రుచి చూచారా?
ఆరంజ్ రోల్స్ • ఫ్రాక్ కరన్ట్స్ •
పైన్‌ఆపిల్ టాఫీ • క్రీమిరోల్స్

Parry's

ప్యారీస్ – విశిష్టకరమైన మిఠాయిలు తయారుచేయువారు

PRS-4417

ప్యారీస్ కన్‌ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పదవి విరమించి స్వరాష్ట్రానికి వెడుతున్న సందర్భంలో శ్రీ పట్టం తానుపిళ్లైకు వారిసతీమణికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విందు ఏర్పాటుచేసి జ్ఞాపకార్థం కొన్ని బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఈ ఏడు 9.5 కోట్ల టన్నుల ధాన్యాలు

కేంద్రమంత్రి ప్రకటన: పంటల భీమా పథకంపై త్వరలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:

వర్షాలు బాగా కురిసినందువల్ల, ఈయేడు దేశంలో 9.5 కోట్ల టన్నులకుపైగా ఆహారధాన్యాలు పండగలవని యిప్పుడు అందనా వేసినట్లు కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోక్ సభలో చెప్పారు.

ఆహారశాఖ పద్దుపై జరుగుతున్న చర్చలో శ్రీ షిండే జోక్యం చేసికొంటూ, యీ ఏడాది ఆహారధాన్యాల నిల్వల విషయంలో ఎలాంటి యిబ్బందీ ఉండదని హామీ యిచ్చారు.

పంటల భీమా పథకం అమలు చేయడంపై రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయాలన్నీ వచ్చాయనీ, యీ విషయమై త్వరలోనే ప్రభుత్వం ఒక బిల్లును ప్రతిపాదించగలదనీ ఆయన వెల్లడించారు.

ఈ ఏడాది ప్రతిపంట గత ఏడాదికన్నా 20 శాతం అధికం కావచ్చునన్నారు. జనవనార పంటకూడా బాగానే ఉందన్నారు.

వ్యవసాయానికి అణుశక్తిని వినియోగించడానికి చర్యలు తీసుకుంటున్నారనీ, భారత వ్యవసాయ పరిశోధనామండలిలో అప్పుడే ఒక అణుశక్తి పరిశోధనా లేబొరేటరీని ఏర్పాటు చేయడం జరిగిందనీ చెప్పారు.

ప్రతిరాష్ట్రంలోను కనీసం ఒక వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతిరాష్ట్రంలోనూ ఒక్కొక్క పెద్ద విత్తనాల క్షేత్రాన్ని కూడా ఏర్పాటు చేయదలచామని చెప్పారు.

ట్రాక్టర్ల అవసరాలను ప్రస్తావించి, ప్రభుత్వరంగంలో చిన్నట్రాక్టర్లను ఉత్పత్తి చేసే కర్మాగారాన్ని ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని చెప్పారు. వచ్చే ఏడు కనీసం 3 నుంచి 4 వేలవరకు ట్రాక్టర్లను దిగుమతి చేసికొంటామనీ, దేశంలో 16 నుంచి 17 వేలవరకు ట్రాక్టర్లు ఉత్పత్తి కాగలవనీ ఆయన తెలిపారు.

అఖిల భారత వ్యవసాయ సర్వీస్‌ను ఏర్పాటు చేయాలన్న విషయాన్ని ప్రస్తావించి, దీనిని తాము సూత్రప్రాయంగా అంగీకరిస్తున్నామనీ, కాని రాష్ట్రప్రభుత్వాల ఆమోదం అవసరమనీ అన్నారు.

ఈ ఏడాది వాతావరణం అనుకూలంగా ఉండడమేకాక, దేశంలో అధికోత్పత్తిని సాధించాలన్న కొత్తరైతులతరం వస్తోందన్నారు. వారికి శాస్త్రీయ వ్యవసాయ అవసరాలు తెలుసుననీ, యింతకుముందు ఎన్నడూ రైతులలో యిలాంటి ఉత్సాహం లేదనీ అన్నారు.

ప్రభుత్వ విధానంవల్లకూడా వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం లభించిందనీ, రైతులు తమ ఉత్పత్తులకు సమంజసమైన ధరను పొందేటట్లు ప్రభుత్వం చూడగలదనీ షిండే తెలిపారు.

చిన్ననీటివనరులు అత్యంత ప్రధానమైనవంటూ, యిందునిమిత్తం 1968—69లో రు. 222 కోట్లు ఖర్చుపెట్టదలచినట్లు వెల్లడించారు.

అంతకుముందు జరిగినచర్చలో ఆహార మండలాలను రద్దుచేయాలని సభ్యులు కోరారు. సహకార, సమాజాభివృద్ధి పథకాలను కూడా సభ్యులు విమర్శించారు.

—:o:—

కావలి మున్సిపల్ ఛైర్మన్

కావలి, ఏప్రిల్ 11: కావలి పురపాలక సంఘాధ్యక్షులుగా అడ్వకేట్ శ్రీ తోట రామమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కాశ్మీర్‌పై దాడి యత్నం పాకిస్తాన్‌కు గట్టి ముప్పు

—కాశ్మీర్‌ముఖ్యమంత్రిసాదిక్ హెచ్చరిక

జమ్మూ, ఏప్రిల్ 11:

కాశ్మీర్‌పై దాడిచేసే పొరపాటుగనుక పాకిస్తాన్ మరోసారి చేయి పూనుకొన్నట్లయితే అందుకు చాలా ఎక్కువ ప్రతిఫలం చెల్లించవలసి వుంటుందని ముఖ్యమంత్రి సాదిక్ హెచ్చరించారు.

పశ్చిమ సరిహద్దు ప్రాంతాలలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి యిక్కడకు 100 మైళ్ల దూరంలో గల రాజపురీలో ప్రసంగిస్తూ, కాశ్మీర్ భారత దేశానికి మకుటమని దాన్ని లాక్కోవాలనే ప్రయత్నాన్ని పాకిస్తాన్ చేస్తే 50 కోట్లమందిని ఎదుర్కొన్నట్లే అవుతుందని ఆయన హెచ్చరించారు.

1947 నుంచి 1965 దాకా పాకిస్తాన్ భారతీయ వీరులపై చేసిన దురంతాలను ప్రస్తావించి, అట్టుంది యిటు శరదార్థులై వచ్చినవారందర్నీ భారత్ పునరావాసమిచ్చి ఆదరించిందనీ, యింకా చాలామందిని పాకిస్తాన్ అక్కడ బలవంతంగా వుంచి వారిని రాజకీయావసరాలకు వాడుకుంటున్నదని శ్రీ సాదిక్ వివరించారు.

ఆయన భారత సైనికుల, సైనికాధికారుల చిత్తశుద్ధి, మనోస్థయిర్యాన్ని ప్రశంసించారు.

—:o:—

సాదిక్‌కు షేక్ అబ్దుల్లా సవాల్

శ్రీనగర్, ఏప్రిల్ 11: కాశ్మీర్ ప్రజలకు తమ ప్రాతినిధ్యం హక్కును నిరూపించుకొనేందుకు ప్లెబిసైట్ ఫ్రంట్‌కు చెందిన సాధారణ కార్యకర్తతో ఎదిరించైనాసరే ఎన్నికలలో పోటీపడి నెగ్గవలసిందనీ, అయితే యీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగాను, నిష్పక్షపాతంగాను జరగాలనీ షేక్ అబ్దుల్లా నేడు కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌కు సవాల్ చేశారు.

ఇక్కడికి 13 మైళ్ల దూరలోని తెల్‌బల్ గ్రామంలో జరిగిన ఒక బహిరంగ సభలో అబ్దుల్లా మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంపై కాక, భారతదేశ సైనికబలంతోను, డబ్బు బలంతోను శ్రీ సాదిక్ ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఏ కాలంలో నయినా ఏ దేశంలో నయినా దేశ ద్రోహులు వుంటారనీ, కాశ్మీర్‌లో యిలా టివారికి కొరతలేదని అన్నారు. భారతదేశాన్ని సమర్థించే కాశ్మీరీలంతా తమ మనస్సును డబ్బుకు అమ్ముకున్నవారే అన్నారు.

ప్లెబిసైట్‌కు ప్రత్యామ్నాయంగా స్వేచ్ఛాయుతమైన,నిష్పక్షపాత ఎన్నికలను తామునమర్థించగలమనీ, పూర్తి వాక్‌స్వాతంత్ర్యాన్ని యిచ్చినట్లయితే, తాము యీ ఎన్నికలలో పాల్గొనగలమనీ, కాని భారతదేశం యిలాంటి హామీ యివ్వగలదా అనీ అన్నారు.

కాశ్మీర్ ప్రజల హక్కును రక్షించడానికి భారతదేశం కాశ్మీర్‌లో ప్రవేశించిందనీ, కాని ప్రజల అనుమతి లేకుండానే శాశ్వతంగా ఈ రాష్ట్రంలో భారత్ తిష్ఠవేసిందనీఅన్నారు.

'జాయ్ క్రేడర్స్' ప్రారంభోత్సవం

విజయవాడ,ఏప్రిల్12: 'జాయిస్-క్రీమ్స్' పంపిణీదారులు జాయ్‌క్రేడర్స్‌స్థానికకాంగ్రెసు ఆఫీసు రోడ్డులో నేటి మధ్యాహ్నం 12—05 నిమిషాల ముహూర్తానికి జాయ్స్ అయిస్ క్రీముల పంపిణీ, అమ్మకాలు ప్రారంభించారు. బెంగుళూరునుంచి 10 రకాల అయిస్‌క్రీములను వీరు యిక్కడకు దిగుమతి చేసుకుని, గుంటూరు, విజయవాడ నగరాలకు పంపిణీ చేస్తున్నారు. మానేజింగ్ పార్టనర్ కె. రఘురామప్రసాద్ పూజచేశారు. అమ్మకాల ప్రారంభోత్సవానికి పలువురు మిత్రులు ప్రముఖులు ఏత్రికలవారు హాజరైనారు.

డాక్టర్ కింగ్‌కు ఢిల్లీ పౌరుల శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: శ్రీ మార్టిన్ లూథర్‌కింగ్‌కు ఢిల్లీపౌరులు నేడు ఒక పెద్ద బహిరంగసభలో శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ వి. కె. కృష్ణమీనన్ అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు జార్జి ఫెర్నాండెజ్, హేమ్ బారువా, కేంద్రమంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావులు డా. కింగ్ శాంతికృషిని ప్రశంసించి జోహార్లర్పించారు.

మూత్రపిండం బదలాయింపు

జోహన్స్‌బర్గ్‌లో విజయవంతమైన శస్త్రచికిత్స

జోహన్స్‌బెర్గ్, ఏప్రిల్ 11: జోహన్స్‌బర్గ్ ఆసుపత్రిలో నిన్న నొక శ్వేతవర్ణీయుని మూత్రపిండాలను శస్త్రచికిత్సద్వారా మార్పిడి చేసినట్లు ప్రకటించబడింది.

ఒక ప్రమాదంలో మరణించిన అమెరికన్ వ్యక్తి ఒకరి మూత్రపిండాలను యీ తెల్లవ్యక్తి మూత్రపిండాలస్థానే అమర్చారని యీ శస్త్రచికిత్ససఫలమైనదని జెనరల్ ఆసుపత్రి వైద్యాధికారి ప్రకటించారు.

విశ్వసనీయవర్గాలద్వారా అమెరికన్‌వ్యక్తి యీ మూత్రపిండం దాత అన్నవిషయం తెలిసింది.

ఆసుపత్రి అధికారి యీ వివరాలు లోగికి చెప్పవద్దన్నాడనే కారణంగా ధృవీకరించలేదు.

—:o:—

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: లోక్‌సభ సమావేశాన్ని బెంగుళూరులో జరపాలన్న ప్రతిపాదనను పరిశీలించేందుకు నియమించనున్న పార్లమెంటు సభ్యుల సంఘంలో నివారి పేర్లను పార్లమెంటు ప్రస్తుత సమావేశం ముగిసేలోగా ప్రకటించడం జరుగుతుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రాం సుభాగ్‌సింగ్ నేడు లోక్‌సభలో శ్రీ కె.ఎల్. గుప్తా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

జాతీయ పతాకంతో సంచీ!

బెంగుళూరు, ఏప్రిల్ 11: "జాతీయ పతాకం సంచులు కుట్టేటందుకు కూడా పనికివస్తుంది" అన్న ఆరోపణ మైసూర్ అసెంబ్లీలో చేయబడ్డది. ఈ ఆరోపణ చేసిన మిలవాద కమ్యూనిస్టు సభ్యులు, జాతీయ పతాకంతో, కుట్టించబడిన సంచీని చూపించారుకూడా. ఈ సంచీని తాము ఒక ప్రభుత్వ అధికారి బంట్రోతు, వారికై సరకులు తీసుకునివెళ్తూ వుండగా దేశప్రతిష్ఠను కాపాడేందుకు తీసుకున్నామని ఆయన చెప్పారు. ప్రభుత్వాధికారులకు సరఫరా అయిన జాతీయ పతాకాలను వారు దుర్వినియోగం చేస్తున్నారని ఆయన చెప్పారు.

ఆహారమంత్రి శ్రీ జెట్టీ సభ్యులు తమ కార్యాలయంలో, ఆ అధికారి పేరునుతమకుతెలుపవలసిందిగాకోరారు.

వరంగల్ పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రంలో మరి 6 సబ్జెక్టులు

వచ్చే విద్యా సంవత్సరంనుంచి బోధన

వరంగల్, ఏప్రిల్ 12— ఇక్కడి పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రంలో వచ్చే ఏడాదినుంచి మరి ఆరు సబ్జెక్టులను బోధించే అవకాశం వున్నట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ సూచనప్రాయంగా తెలియజేశారు.

యిప్పుడు ఇంగ్లీషు, తెలుగు, లెక్కలు, కెమిస్ట్రీల బోధనకు వున్న సౌకర్యాలకు తోడు, ఫిజిక్స్, జూయాలజీ, బోటనీ, కామర్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్సుల బోధనకుకూడా వచ్చే విద్యా సంవత్సరం నుంచి సౌకర్యాలు కల్పించే అవకాశం వున్నదని ఆయన చెప్పారు. దీనికి 59 లక్షల రూపాయల ఖర్చవుతుందని, యిందులో యు. జి. సి 20 లక్షల రూపాయలను, రాష్ట్రప్రభుత్వం 25 లక్షల రూపాయలను నాల్గవ ప్రణాళికా కాలంలో యివ్వనలసి వుందని ఆయన అన్నారు.

ఇదిలావుండగా యు. జి. సి. నియమించిన చంద్రారెడ్డినంఘం పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాన్ని సందర్శించి, దాని కార్యకలాపాలను పరిశీలించింది. కేంద్ర శాశ్వత భవనాల నిర్మాణ స్థలాన్నికూడా బృందం చూసింది. విశ్వవిద్యాలయ అధికారులతోను, జిల్లా కలెక్టరుతోను శ్రీంద్రం విస్తరణకు సంబంధించిన సమస్యను గురించి చర్చించారు.

సాదిక్‌కు గట్టి జవాబు

—కాశ్మీర్ ప్రజల ఆకాంక్ష

శ్రీనగర్, ఏప్రిల్ 11: కాశ్మీర్ ప్రజలకు తమ ప్రాతినిధ్యం హక్కును నిరూపించుకొనేందుకు ప్లెబిసైట్ ఫ్రంట్‌కు చెందిన సాధారణ కార్యకర్తతో ఎదిరించైనాసరే ఎన్నికలలో పోటీపడి నెగ్గవలసిందనీ, అయితే యీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగాను, నిష్పక్షపాతంగాను జరగాలనీ షేక్ అబ్దుల్లా నేడు కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌కు సవాల్ చేశారు.

ఇక్కడికి 13 మైళ్ల దూరలోని తెల్‌బల్ గ్రామంలో జరిగిన ఒక బహిరంగ సభలో అబ్దుల్లా మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంపై కాక, భారతదేశ సైనికబలంతోను, డబ్బు బలంతోను శ్రీ సాదిక్ ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఏ కాలంలో నయినా ఏ దేశంలో నయినా దేశ ద్రోహులు వుంటారనీ, కాశ్మీర్‌లో యిలా టివారికి కొరతలేదని అన్నారు. భారతదేశాన్ని సమర్థించే కాశ్మీరీలంతా తమ మనస్సును డబ్బుకు అమ్ముకున్నవారే అన్నారు.

ప్లెబిసైట్‌కు ప్రత్యామ్నాయంగా స్వేచ్ఛాయుతమైన,నిష్పక్షపాత ఎన్నికలను తామునమర్థించగలమనీ, పూర్తి వాక్‌స్వాతంత్ర్యాన్ని యిచ్చినట్లయితే, తాము యీ ఎన్నికలలో పాల్గొనగలమనీ, కాని భారతదేశం యిలాంటి హామీ యివ్వగలదా అనీ అన్నారు.

కాశ్మీర్ ప్రజల హక్కును రక్షించడానికి భారతదేశం కాశ్మీర్‌లో ప్రవేశించిందనీ, కాని ప్రజల అనుమతి లేకుండానే శాశ్వతంగా ఈ రాష్ట్రంలో భారత్ తిష్ఠవేసిందనీఅన్నారు.



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 66/ 2/ 6.